VISALAANDHRA, VIJAYAWADA, PHONE: No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం 193

ఎల్లప్పుడు వాడండి
హోమ్లి Homely చప్పల్స్
CHAPPALS KANPUR
వ్యాపార వివరములకు :
నాగేశ్వర్ స్టోర్సు, విజయవాడ - 1

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ * 9 నవంబరు 1959 * సోమవారం [సంచిక 210

Iris INKS
AUTHORISED DEALER & STOCKIST
గమిని రంగయ్య
మెయిన్‌రోడ్. రాజమండ్రి

'ఎర్రసేన లక్ష్యం స్వదేశరక్షణేగాని పరదేశ ఆక్రమణకాదు'

అక్టోబరు విప్లవ వార్షికోత్సవ సందర్భంలో రష్యా రక్షణమంత్రి మాలినోవస్కీ ఉద్ఘాటన

అధిక ధరలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాపితమైన ఆందోళన

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

[విశాలాంధ్ర విలేఖరి]

హైద్రాబాద్, నవంబరు 8

జూన్ నెలనుండి ఇప్పటికీ, గత ఐదు నెలల్లోనూ నూటికి 35 వంతుల వరకు ఆహార పదార్థాల ధరలు పెరిగిపోయాయనీ, అందుచేత ఈపరిణీత ధరలను ప్రభుత్వం అరికట్టేటట్లు అన్ని ట్రేడ్ యూనియన్ సంస్థలు, ప్రజాసంఘాలు, రాజకీయ సంస్థలు ఏకమై రాష్ట్రవ్యాపిత ఆందోళన ప్రారంభించాలనీ ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ తీర్మానించింది.

గత మూడు రోజులుగా జరుగుతున్న కార్యవర్గ సమావేశాలు చేటితో ముగిశాయి. ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందుకు తీవ్రాందోళనను వ్యక్తం చేస్తూ కార్యవర్గంచేసిన తీర్మానం ఈవిధంగా వుంది.

"బియ్యం, మిర్చి, నూనె, పంచదార, బంతిపండు, పెండ్లైన వైశ్యుడిన జీవితావసర వస్తువుల ధరలు జూన్ - అక్టోబరులమధ్య అయిదు నెలల్లోనే విపరీతంగా పెరిగిపోయాయి. కొన్నింటిధరలు నూటికి 10 వంతులు మరికొన్నిటిధరలు నూటికి 35 వంతుల వరకు పెరిగాయి.

పంటల తరుణం సమీపించినప్పటికీ ధరలు తగ్గుముఖం పట్టడానికి బదులు పూహాతీతంగా పెరిగిపోతున్నాయి. సామాన్య ప్రజలు, శ్రామికుల ఆర్థిక పరిస్థితులు ఘోరంగా తయారవుతున్నాయి.

ధరలు ఈవిధంగా పెరిగిపోవడం వలన కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగుల జీతాల విలువ పడిపోయింది. వీరి కొనుగోలుశక్తి ఇంచుమించు 1939 స్థాయికి దిగింది. అంటే కనుపుస్థాయి కంటే కిందికి పడిపోయిందన్నమాట. అనేక పోరాటాలు నడిపిన ఫలితంగా ఇటీవలజీతాలలో ఏ కొద్ది పెరిగినా ఆ పెరుగుదల అచరణలో కనపడకుండా అదృశ్యమైపోయింది.

ఎట్టి రాజకీయ దృక్పథాలు కల్గి నప్పటికీ అన్ని ట్రేడ్ యూనియన్ సంస్థలూ ఇతర ప్రజాసంఘాలతోను, రాజకీయ సంస్థలతోను చేతులు కలిపి ఈఅధికధరలను ప్రభుత్వంఅరికట్టేటట్లు రాష్ట్రవ్యాపిత ఆందోళనను వెంటనే ప్రారంభించ వలసిందిగా ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కోరుతోంది.

స్థానిక, జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఎక్కడికక్కడ ట్రేడ్ యూనియన్ సంస్థలు, ప్రజాసంస్థలు, యువజన సమావేశాలు జరిపి ఈ తీవ్ర ధరల వ్యతిరేకోద్యమానికి తగు కార్యక్రమాన్ని అరటంలించాలని కార్యకర్తలిం విజ్ఞప్తి చేస్తుంది.

పాక్, అస్సాం ప్రతినిధుల చర్చల ముగింపు

న్యూఢిల్లీ, నవంబరు 7

సరిహద్దు నిర్ణయం కొరకు ఉభయ లోయలలో సాగుతున్న రాయబార పాకిస్తాన్, అస్సాం ప్రతినిధుల సంప్రదింపులు చేటితో ముగిశాయి.

అంగీకారంపడిన నిర్ణయాలను త్వరలో ప్రకటిస్తారని ఒక ప్రతినిధి చెప్పాడు.

తూర్పుపాకిస్థాన్ ప్రతినిధివర్గానికి నాయకుడు మజిద్. అస్సాం ప్రతినిధి వర్గానికి నాయకుడు శ్రీ యల్. శర్మ.

నిర్బంధ ప్రతీఘాతలకు శిక్షించేందుకు

[illegible] ప్రభుత్వం విస్తృత అధికారాలు [illegible]

బియ్యం బస్తాలను దింపడానికి నిరాకరణ

కలకత్తా రేవు కార్మికుల చర్య

కలకత్తా, నవంబరు 7

నేటి మధ్యాహ్నం బర్మాకు వెళ్ళిన కలకత్తా రేవుకు చేరిన 'భారత రాణి' అన్న ఆహార నౌకలో, సరకులను దించే కార్యక్రమాన్ని రేవు కార్మికులు బహిష్కరించారు.

కలకత్తాకు 56 మైళ్ళ దూరంలో ఈనౌకకు లంగరువేసి, అక్కడకక్కడ కూలీ యిచ్చి నావలోని సరకును బుధవారంనాడు కొంత దింపడం జరిగింది. యజమానులు చేసిన ఈఅక్రమ చర్యకు నిరసనగా, కలకత్తా రేవు కార్మికులీ బహిష్కరణ కార్యక్రమాన్ని చేబట్టారు.

డాక్ మజ్దూర్ యూనియన్ ఈ బహిష్కరణ కార్యక్రమాన్ని తలపెట్టింది.

ఈ దర్యాప్తు రేవు అధికారుల ప్రతినిధి ఈవిధంగా చెప్పారు:

కొంతసేపు మేము వేచి చూస్తాం. అప్పుడు నౌకలోని బియ్యం బస్తాలను దింపడానికి అధికారులమే వేరే ఏర్పాట్లు చేస్తాం.

ఓడలనుంచి సరుకులు దించడానికి నిరాకరణ

కలకత్తా రేవుకార్మికుల నిరసన

కలకత్తా, నవంబరు 6

కలకత్తా రేవులో పని చేస్తున్న 20,000 మంది రేవు కార్మికులలో మెజారిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న కలకత్తా రేవు కార్మిక సంఘం నగరానికి 56 మైళ్ళ దిగువన కొత్తగా నిర్మించిన హల్దియా రేవులో సౌకర్యాలు వినియోగించుకోదలచిన అన్ని ఓడలనూ బహిష్కరించాలని నిర్ణయించింది.

చౌక కూలీలను తెచ్చినందుకు నిరసనగా యీ నిర్ణయం చేయబడింది.

పంచాయతీ సమితులు :

కణితి సమితి ఉపాధ్యక్షుడుగా కమ్యూనిస్టు అభ్యర్థి ఎన్నిక

చాలచోట్ల కాంగ్రెసేతరుల గెలుపు

విశాఖపట్నం, నవంబరు 7

విశాఖపట్నం జిల్లా కణితి పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడుగా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పోతిన సన్యాసిరావుగారు ఎన్నికైనారు.

విశాఖపట్నం తాలూకా కణితి పంచాయితీ సమితి అధ్యక్షు, ఉపాధ్యక్ష ఎన్నికల్లో కాంగ్రెసువర్గం పాల్గొనలేదు. మొత్తం 26 మంది సభ్యులకు 13 గురు హాజరైనారు. హాజరైన సభ్యులందరు కమ్యూనిస్టు, మాజీ కె. యల్. పి., స్వతంత్రులు కలిసి ఏర్పడిన ప్రంటుకుచెందినవారు.

శ్రీ రాటకొండ నర్సింగరావుగారు అధ్యక్షులుగానూ, శ్రీ పోతిన సన్యాసిరావు (కమ్యూనిస్టు) గారు ఉపాధ్యక్షులుగానుఏకగ్రీవంగా ఎన్నికైనారు.

సంతనూతలపాడులో కాంగ్రెసు ఓటమి

[illegible] సంతనూతలపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా కమ్యూనిస్టు అభిమాని శ్రీ ముండ్లమూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడుగా కమ్యూనిస్టుపార్టీచే బలపర్చిన స్వతంత్రుడు శ్రీ చెర్కూరి వల్లూరి నాయుడుగార్లు ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

అమ్మనబ్రోలు

ఒంగోలు తాలూకా అమ్మనబ్రోలు సమితి అధ్యక్షుడుగా కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్రులచే బలపర్చబడిన శ్రీ ఓబయ్య వీరయ్యగారు ఎన్నికయినారు. వీరికి 17 ఓట్లు రాగా, వీరిలో పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ [illegible]

మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో బ్రహ్మాండమైన పౌరసైనిక విన్యాసాలు

లండన్, నవంబరు 7

"రష్యా సైన్యాలు ఎల్లప్పుడూ సర్వ సన్నాహాలతో సిద్ధంగా వుంటాయి. అయితే అది స్వదేశ రక్షణకేగాని, ఇతర రాజ్యాలపై దాడి చేయడానికి కాదు"అని సోవియట్ రక్షణమంత్రి మార్షల్ రోడియాన్ మాలినోవస్కీ నేడు మాస్కో రెడ్ స్క్వేర్‌లో పెద్ద సైనిక విన్యాసం ప్రారంభమయ్యే ముందు జరిగిన సభలో చెప్పారు.

ఈనాడు జరిగిన విన్యాసాలు గత యుద్ధానంతరం జరిగిన విన్యాసాలన్నిటికంటే చాలా తక్కువకాలం తీసుకున్నాయి.

ఒక్కక్షణంకూడా ఆటూ, ఇటూ వ్యత్యాసంలేకుండా, సాగిపోయిన ఈ విన్యాస కార్యక్రమంలో క్రొత్త ఆయుధాలనేమి, మారణయంత్రాలనేమి ప్రదర్శించలేదు. అయితే, సోవియట్ శాస్త్రవేత్తల మహత్తర విజయాలైనచంద్రమండల బంగారుఖర్జు "స్పుత్నిక్" నమూనాలను మోటారు బండ్లమీద ఊరేగించారు.

అందర్ని ఆకర్షించినది ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణంవలన ఘనీభవింపబడినప్రాక్ ఛిశ్చిమరాజ్యాలఅనుమానాలను, పరస్పర విభేదాలన్నుభేదించడానికి చిహ్నమా, అన్నట్లు ఊరేగింపబడుతున్న హిరుమిచ్చేదక అణు నౌక "లెనిన్" నమూనా. "అక్టోబరు మహావిప్లవ యశస్సు చిరస్థాయి యగుగాక!" "సోవియట్ కమ్యూనిస్టుపార్టికి మా జేజేలు" అన్నవి నినాదాలను ప్రదర్శిస్తూన్న వాహనాల వెనుక పిరిమిడ్‌రేగింపు బయలుదేరింది.

రెడ్ స్క్వేర్‌లోని, లెనిన్, స్టాలిన్ స్మారక భవన ఉపరితలము నభిష్టించి నిలబడి నికిటా క్రుశ్చేవ్, తదితర సోవియట్ నాయకులు ఈ విన్యాసాన్ని వీక్షించారు. 42 సంవత్సరముల కమ్యూనిస్టు పరిపాలనలో రష్యా సాధించిన మహా విజయాలను ప్రదర్శిస్తూ మూడున్నర గంటలసేపు ఈ పౌర, సైనిక విన్యాసాలు జరిగాయి.

మార్షల్ మాలినోవిస్కీ తెరు ఉపన్యాసంలో రష్యా సాధించిన ఆర్థిక పురోగమనాన్ని, పారిశ్రామిక అభివృద్ధి, అణుశక్తి రాకెట్ శాస్త్రాలలో సోవియట్ నిపుణులు సాధించిన విజయాలను పేర్కొన్నారు. సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ అమెరికా పర్యటన, శాంతిలక్ష్య సాధనకు అభిప్రాయపడినట్టిందని పేర్కొనించారు.

చంద్రమండలం చుట్టూ 3వ లూనిక్ ద్వితీయ పరిభ్రమణం సంపూర్తి

మాస్కో, నవంబరు 7

సోవియట్ చంద్రమండలరాకెట్టు, మూడవ లూనిక్, రెండవ పరిభ్రమణం పూర్తిచేసి చంద్రమండలాన్ని ఎక్కడ నుండి, ఫోటోలు తీసిందో అక్కడికి చేయకుండని, మాస్కో యువజన పత్రిక కామ్‌సొమొలస్కాయ్యరయా, ప్రావాడ నేడు ప్రచురించిందని, టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది. భూమండల, సూర్యకుండల ఆకర్షణ శక్తుల ప్రభావంగా లూనిక్ కక్ష్యతప్పుతున్నది. అది క్రమేపీ భూమండలాన్ని ఆవరించిన దళసరి వాతావరణాన్ని ఏప్రిల్ నెలనాటికి సమీపించి దగ్ధమైపోగలదని భావించబడుతున్నదని యువజన పత్రిక చెప్పింది.

డక్కన్ హెరాల్డ్‌లో సమ్మె

బెంగుళూరు, నవంబరు 7

డక్కన్ హెరాల్డ్ (ఇంగ్లీషు) "ప్రజావాణి" (కన్నడ) దినపత్రికలలో పనిచేసే కార్మికులు నేటి ఉదయం "ఎట్టి మరతులూ" లేకుండా సమ్మెను బలపరుచుకున్నట్లు కార్మిక సంఘ కార్యదర్శి చెప్పారు.

అక్టోబర్ 29 నుండి మీ సమ్మె జరుగుతున్నది.

ఉత్తర వియత్నాంపై అసత్యారోపణలు

భద్రతాసమితి ఉపసంఘ నివేదికపై సోవియట్ వ్యాఖ్య

బి. రా. స, నవంబరు 7

లావోస్ దేశంలో ఉత్తరవియత్నాం సైన్యాలు ఎటువంటి దాడులలో పాల్గొంటున్నటు సమాచారం లేదని భద్రతాసమితి ఉపసంఘం సమర్పించిన నివేదిక, లావోస్ ప్రభుత్వ అక్రమ ఆరోపణలను, విని వారిని బలపరిచే యితర రాజ్యాల దుష్ప్రచారాన్ని బట్టబయలుచేసిందని సోవియట్ ప్రభుత్వ ప్రతినిధివర్గం యిక్కడ వ్యాఖ్యానించింది.

"ఈ ఉప సంఘంలోని సభ్యులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఉత్తర వియత్నామునకు వ్యతిరేకముగా, వారి అబద్ధపు ఆరోపణలను సమర్థించుకోడానికి, సమాచారం సేకరించలేక పోయారు. భారతదేశ (అధ్యక్షులు) పోలెండు, కెనడాలుగల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం వెంటనే, తన బాధ్యతలను నిర్వహించడం ప్రారంభించాలని" కోరారు.

ఈ అంతర్జాతీయ పర్యవేక్షకసంఘం కాని, వెంటనే తన పనిని ప్రారంభించకపోతే 1954 లో ఇండోచైనా సమస్యని జెనీవాలో చర్చించిన అన్ని రాజ్యాలను వెంటనే సమావేశపరచి లావోస్ పరిస్థితిని చర్చించవలసి వుంటుందని సోవియట్ ప్రతినిధివర్గం చెప్పింది.

జెనీవా సమావేశ నిర్ణయాలలో ఐక్యరాజ్యసమితి జోక్యంచేసుకుంటే, అసలే క్లిష్టంగావున్న లావోస్ సమస్యలో మరికొన్ని చిక్కులు ఏర్పడవచ్చునని, జనీవా నిర్ణయాలు వమ్ము చేయడానికి కొన్నివర్గాలు తీవ్ర ప్రయత్నిస్తున్నాయని ప్రతినిధివర్గం అభిప్రాయం వెలిబుచ్చింది.

భద్రతా సమితి ఉపసంఘం నివేదికమీద లావోస్ ప్రతినిధివర్గం ఎలాంటి వ్యాఖ్యానాలు చేయనిరాకరించాయి.

రేషనలైజేషన్ వల్ల జూట్ మిల్లుల మూత

పశ్చిమ బెంగాల్లో పరిణామం

కలకత్తా, నవంబరు 6

పశ్చిమ బెంగాల్లో ప్రవేశపెట్టబడిన రేషనలైజేషన్ ఫలితంగా గత మూడు సంవత్సరాల్లో 12 జనపనార మిల్లులు మూసివేయబడ్డాయని నేడిక్కడ రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ అబ్దుల్ సత్తార్ చెప్పారు.

తద్వారా యీ పరిశ్రమలో పని చేసేవారి సంఖ్యకూడ 1951 లో 2,81,000 మంది వుంటే, నేడు 2,30,000మందికి తగ్గిపోయిందన్నారు.

కార్మికులుపొందే సౌకర్యాలు, చేత నాలుకూడ చాల తక్కువగా వున్నాయని, వేజ్ బోర్డును నియమించవలసిందిగా కేంద్రాన్ని కోరుతామని మంత్రి అన్నారు.

సమ్మెలు పూర్తయిన అన్ని జనపనారాలను రాజస్థాన్‌లో రద్దుచేయబడ్డాయి.

పర్వతారోహణలో టెన్సింగు పుత్రిక నీమా రికార్డు

ఖాట్ మండూ, నవంబరు 7

ఎవరెస్టు శిఖర ఆరోహకుడు, టెన్‌సింగ్ నార్కే, పదిహేడేండ్ల పుత్రిక నీమా 22,440 అడుగులవరకు పర్వతారోహణచేసి పిన్నవయస్కులలో, పర్వతారోహణయందురికార్డును స్థాపించింది.

ఈ మధ్యన బోయూ, పర్వత ఆరోహణ చేయాలని శ్రీమతి కొగాన్ నాయకత్వాన బయలుదేరిన స్త్రీల జట్టులో ఈమె వుంది. అయితే నీమా 22,440 అడుగులవరకు ఎక్కి అక్కడనుంచి జట్టు నాయకురాలు సెలవు తీసుకొని తిరిగి వచ్చేసింది. జట్టువారు 23,000 అడుగుల వరకు ఎక్కి అక్కడ స్థావరము ఏర్పరచుకోవాలని బయలుదేరి దురదృష్టవశాత్తు తిరిగి రాలేకపోయారు.

నీమా కూడా జట్టుతో యింకా ఎత్తుకి వెళితానన్నది. కాని జట్టు నాయకురాలు వాతావరణ పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేవని నీమాని తిరిగి వెళ్లిపోమని బలవంతం చేసింది. నీమా బంధువులాలు డూనాకూడా, అమెతో తిరిగి వచ్చేసింది.

నీమాకు ఆమె చెల్లెల పెమ్‌పెమ్‌కు, వారి బంధువు డూనాకు ప్రధాని నెహ్రూలా తమ ఆశీర్వచనములు పంపించారు.

కాంగ్రెసుతో ప్ర. సో. పార్టీ సహకారం

పార్టీ మహాసభలో ప్రతినిధులమధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు

బొంబాయి, నవంబరు 7

జాతీయ పరిస్థితులపై పార్టీ కార్యవర్గం రూపొందించిన తీర్మానం నేడు ప్రజా సోషలిస్టుపార్టీ రజతోత్సవ మహాసభలో చర్చకు వచ్చినప్పుడు దర్బంలో కాంగ్రెస్‌తో తమపార్టీ సహరించాలా లేదా అన్న అంశంపై ప్రతినిధుల్లో తీవ్రమైన భేదాభిప్రాయాలు పొడసూపాయి. ఏడు గంటలపాటు చర్చ జరిగినా ఆ సమస్యపై వోటింగ్ తీసుకోవడం సాధ్యపడలేదు.

ఈ తీర్మానంపై చర్చ రేపు కొనసాగుతుంది.

తీర్మానంలో గల ఈ క్రింది వాక్యంపైనే ప్రతినిధులు తమ దృష్టిని కేంద్రీకరించి విమర్శనలు సాగించారు.

"విధానాలపైనా, వాటిని అనుసరించే సంకర్భంలోనూ ఉభయపార్టీల మధ్య విభేదాలు కొనసాగినంతకాలం ప్ర. సో. పార్టీ కాంగ్రెసుతో సహకరించడంవలన దేశానికి ఏవిధమైన ప్రయోజనం వుండదు. పైపెచ్చు విభేదాలుండగా సహకరించడం వలన విచ్ఛిన్నశక్తులకు బలం చేకూర్చినవారమవుతాం. ప్రజల్లో నిస్పృహను తీవ్రతరం చేసినవారమవుతాం."

పార్టీ కార్యదర్శి శ్రీ యస్. జి. గోరే జాతీయ పరిస్థితులపై కార్యవర్గం రూపొందించిన తీర్మానాన్ని సమావేశంలో ప్రతిపాదించగానే చాలమంది ప్రతినిధులు కాంగ్రెసుతో సహకరించాలన్న భావం. ఆ తీర్మానంలో ఉదహరించడానికే తమ తీవ్రమైన అభ్యంతరాన్ని వెలిబుచ్చారు. కాంగ్రెసుతో సహకరించాలన్నప్పుడు తీర్మానంలో వుండవలసిన అవసరం ఏమిటని వారు ప్రశ్నించారు.

కాంగ్రెసుతో సహకరించాలట

దానిపై శ్రీ అశోక మెహతా మాట్లాడుతూ ప్రజాసోషలిస్టుపార్టీ సహకరించవలసిన పార్టీ దేశంలో ఏదైనా వున్నదా అంటే అది కాంగ్రెస్ పార్టీయేననిఅన్నారు అయితే ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెసులో కలసిపోయే సమస్యేలేదన్నారు. మనసరిహద్దులపై చైనా దురాక్రమణ జరిపిన ఫలితంగా నేడు దేశంలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందనీ, ఈ క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెసు - ప్రజాసోషలిస్టు పార్టీల మధ్య సహకారం వుండటం అవసరమనీ శ్రీ అశోక మెహతా ఖరారించారు.

శ్రీ అశోక మెహతా వాదనలను మహారాష్ట్ర ప్ర. సో. పార్టీ నాయకుడైన శ్రీ యస్. యమ్. జోషీ బలపరిచారు.

జాతిని రక్షించుకోవలసినప్పుడూ, మన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడూ ఎవరితో మేము కలవమని చెప్పే హక్కు పార్టీకిలేదని శ్రీ జోషీ వాదించారు.

ఆయనింకా యిలా అన్నారు:

"ప్రధాని నెహ్రూగారు నుండి దేశ పరిపాలనా బాధ్యతను, రక్షణ బాధ్యతను తీసుకోవలసినది ప్రజాసోషలిస్టు పార్టీకి లేదు. ఆయన వైదొలగిపోవాలని మనం అనడంలేదు. పరిస్థితిని జయప్రదంగా ఎదుర్కొనడానికి దేశ ప్రజలందరిని సమీకరించగలిగిన శక్తి నేడు ఒక్క నెహ్రూకే వున్నది. అందువలన ఆయన వుండడం అవసరమని మనం భావిస్తుకోవాలి."

కాంగ్రెసు-సోషలిస్టు పార్టీని స్థాపించినవారిలో ఒకరైన శ్రీ ఆర్. ఎ. ఖిద్వాయ్ యు. పి. పార్టీ శాఖ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ సింగ్ గారు మాట్లాడుతూ కాంగ్రెసు సహకారాన్ని పార్టీ కోరదలచుకోలేదన్న విషయాన్ని ఈ మహాసభ స్పష్టపరచాలని కోరారు.

శ్రీ ఖిద్వాయ్ యిలా అన్నారు

ఈ విషయంలో మన వైఖరిని స్పష్టం చేయవలసివుంది. ఎందుకల్లనంటే ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెసులో కలసిపోతున్నదనే భావం దేశంలో బాగా వ్యాపించివుంది.

కలవని పేరంటానికి వెళ్ళరాదు

శ్రీ నిడేక్ ముఖర్జీ (బెంగాల్) మాట్లాడుతూ యిప్పటికి ఏర్పాటయిన సంకీర్ణప్రభుత్వాలు ఆశించినంతగా ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించలేకపోయాయని అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

కేరళలో స్వతంత్రంగా పోటీ చేయడానికి ఆర్. యస్. పి. నిర్ణయం

క్విలన్, నవంబరు 7

కేరళలో త్వరలో జరుగబోతున్న ఎన్నికల్లో 20 నియోజక వర్గాల్లో తన స్వతంత్ర అభ్యర్థులను పోటీ పెట్టడానికి రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నిశ్చయించింది.

తమకు పరిస్థానాలను కేటాయిస్తామన్న కాంగ్రెసుపార్టీ ప్రతిపాదనను రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ తిరస్కరించింది.

ఎన్నికల్లో రివల్యూషనరీపార్టీ తీసుకోవలసిన వైఖరిని చర్చించుకొనేందుకు జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ఈ నిర్ణయం తీసుకొన్నదని నేడిక్కడ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. శ్రీ కంఠన్ నాయర్ ప్రకటించారు.

స్థానాల పంపకం విషయంలో కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీ, ముస్లిం లీగులు చేసుకొన్న వోట్ల పంపకం పద్ధతిని శ్రీ నాయర్ విమర్శించారు. కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని పడగొట్టడానికి జరిగిన ఆందోళనలో రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నిర్వహించిన ప్రముఖ పాత్రను అంతా తొలగించడం ఆ పార్టీలు మరచిపోవడం అత్యంత శోచనీయమైన విషయమన్నారు.

కేరళ శాసనసభలో గల 126 స్థానాల్లోనూ పరిస్థానాలను తమకు కేటాయించవలసిందిగా కాంగ్రెసును ఆర్. యస్. పి. కోరింది. అదేవిధంగానే పరిస్థానాలను కేటాయిస్తూ కేరళ ప్రజా కాంగ్రెసు అధ్యక్షుడు గత రాత్రి పత్రికా ప్రకటనం వెలువరించారు. కాని వారు కేటాయించిన నియోజకవర్గాల్లో కొన్నింటిలో ఆర్. యస్. పి. కి బాగా బలంలేదు. అందువలన కాంగ్రెసువారి ప్రతిపాదనను తిరస్కరించి, స్వంతంగా 20 నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నిశ్చయించింది.

అమెరికా అధ్యక్షుడిచే కార్మిక వ్యతిరేక చట్టం అమలుకు హైకోర్టు ఆమోదం

వాషింగ్టన్, నవంబరు 7

116 రోజులనుంచి అమెరికా ఉక్కు కార్మికులు సాగిస్తున్న కార్మికులసమ్మె సక్రమమైనదికాదని, హైకోర్టు ఈవేళ తీర్పునిచ్చింది. ఈ తీర్పు ఫలితంగా కార్మికులు పనిలోనికి వెంటనే పోకపోతే, ప్రభుత్వం వారి మీద తీవ్రచర్యలు తీసుకోవచ్చును. అయితే ఈ తీర్పుకి 9 మంది న్యాయమూర్తులలో 8 గురు న్యాయమూర్తులే అంగీకరించారు. విలియం డగ్లస్ అనే న్యాయమూర్తి ఈ మెజార్టీ తీర్పుతో విభేదించారు.

116 రోజులనుంచి ఉక్కుకర్మాగారాలలో సాగుతున్న సమ్మె యింకా కొనసాగితే దేశానికి హానికరమని, అమెరికా అధ్యక్షులు, కార్మిక వ్యతిరేక చట్టమైన టాఫ్ట్ హార్ట్లీ చట్టంలోని నిబంధనలు అమలు పరచారు.

ఈచట్ట నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని ఉక్కు పనివారల సంఘం క్రింద కోర్టులో అప్పీలుపెట్టింది. అది క్రింది కోర్టులో నిరాకరించారు. యిప్పుడు హైకోర్టు క్రింది కోర్టు తీర్పును భంగపరచింది.

(మిగతా 4 వ పేజీలో)

వికారి నామ సంవత్సర
కార్తీక శుద్ధ
నవమి ఉ. 10-23
శతభిషం తె. 3-26

విశాలాంధ్ర

సోమవారం 9-11-1959

ఇళ్ళ సమస్యా

మనదేశంలో పల్లెల్లోను, పట్టణాల్లోనూ కూడ ఇళ్ళ సమస్య ఆయేటికాయేడు గడ్డుగా తయారవుతోంది.

జనాభా పెరుగుదలకు తగ్గట్లు, ఇళ్ళ సంఖ్య పెరగకపోవటమే యీ క్లిష్టతకు కారణం.

ఉదాహరణకు బొంబాయిలో గత పాతికేళ్ళలోనూ జనాభా 150 శాతం పెరిగితే, ఇళ్ళు మాత్రం 35 శాతమే పెరిగాయి. ఫలితంగా, 1951 జనాభా లెక్కలప్రకారం ఒక్కొక్క ఇరుకు కొంపలోనూ, ఒక్కొక్క గదిలోనూ ఇరవయ్యేసిమంది చొప్పున కాపురముంటున్న జనం 50 వేల మంది వరకూ వున్నారు.

పల్లెల్లో వృత్తులుపోయి, జీవనోపాధికోసం పట్టణ వాసాలకు వలసపోతున్న జనం ఇటీవల హెచ్చుకావటం వల్ల, కొంచెంతరతమ భేదాలున్నా- ఇంచుమించు అన్నినగరాల్లోను, పట్టణాల్లోనూ కూడ పరిస్థితి ఇలానే వుంది.

మధ్యతరగతివారు, తక్కువ ఆదాయం వచ్చేవారు, కార్మికులు, పేదలూ ఇళ్ళు దొరక్క, దొరికినా అద్దెలు భరించలేకపడుతున్న యిబ్బంది ఇంతింత కాదు. తత్ఫలితంగా అనేక పట్టణాల్లో నుురికిపేటలు పెరిగిపోయాయి. ఒక్క విజయవాడలోనే కాలవగట్టులమీద పాకలు వేసుకొని కాపురముంటున్న జనం ఇరవైవేల మంది దాకా ఉన్నారు.

ఇలాగే పల్లెల్లోకూడా ఇళ్ళస్థలాలు కొనుక్కోలేక, ఇళ్ళు వేసుకోలేక - హరిజనులు వగైరా వెనుకబడ్డ తరగతుల వారు ఎన్నో బాధలు పడుతున్నారు.

ఇళ్ళ సమస్య ఇంతక్లిష్టంగా వున్నదనీ, మున్ముందు ఇంకా క్లిష్టతరం కాబోతున్నదనీ ప్రభుత్వానికి తెలియకపోలేదు.

1951 లో బస్తీల్లో 25లక్షల యిళ్ళు కొరతగా వున్నాయనీ, తాము ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వేసుకున్న పథకాలన్నీ అమలుజరిగితే 1961నాటికి ఒక్క బస్తీల్లోనే 50 లక్షల ఇళ్లు కొరతగా వుంటాయనీ ప్రభుత్వ నివేదికలు తెలియజేస్తున్నాయి.

దేశీయ అవసరాలకు చాలీచాలకుండా తయారుచేసిన ఆ పథకాలు కూడా సరిగ్గా అమలు జరగటం లేదనీ, గృహనిర్మాణ పరికరాలకు ధరలు పెరగటంవల్ల కేటాయించిన డబ్బు చాలటంలేదనీ ప్రభుత్వం ఇటీవల ఆపథకాలను,నిధులనూ సగానికి సగం విరగ్గోసింది.

రెండో పంచవర్ష ప్రణాళిక ఇంకో వీణర్థంలో పూర్తికాబోతోంది. పథకాలమీద పథకాలు తయారవుతున్నా, పని మాత్రం అసంతృప్తిగా వుంది. ఈ ప్రణాళికా కాలంలో, మొదట లక్షా 28 వేల యిళ్ళు కడదామను కున్నారు. తర్వాత 64300 కు తగ్గించారు.

తక్కువ ఆదాయం వారి ఇళ్ళ పథకాలనీ, మధ్య ఆదాయంవారి ఇళ్ళపథకాలనీ, పారిశ్రామిక గృహసహాయ పథకాలనీ, గ్రామీణ గృహ పథకాలనీ ఏమేమో తయారు చేశారు. ఏఒక్కటీ అనుకున్న ప్రకారం అమలుజరగటంలేదు.

పారిశ్రామిక గృహసహాయ పథకాల ప్రకారం పరిశ్రమల యజమానులు కార్మికుల కవసరమైన ఇళ్లు కట్టించాలి. అలా కట్టిస్తే యజమానులకయ్యే ఖర్చులో సగం ప్రభుత్వం అప్పుగా యిస్తుంది. నాల్గో వంతు ఉచితంగా యిస్తుంది. మిగతాది కార్మికులవద్ద రాబట్టుకోవచ్చు.

లాభాలు విపరీతంగా వస్తున్నా, ప్రభుత్వం ఇన్ని సౌకర్యాలు కల్గిస్తున్నా, పారిశ్రామికయజమానులుమాత్రం ముందుకు రావటంలేదు. ప్రభుత్వంకూడా వారిచే విధిగా కట్టించేటట్లు చూడటంలేదు.

తక్కువ ఆదాయం వారి ఇళ్లస్కీములు కూడా ఇలాగే వున్నాయి. రెడ్ టేపిజం వల్లనైతేనేమి, అప్పులు మంజూరు చేయటంలో అధికారులు అనేక చిక్కులు కల్గించటంవల్లనైతేనేమి, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేనందువల్లనైతేనేమి ఫలితం బహు తక్కువగా వున్నది.

ఉదాహరణకు మన ఆంధ్ర రాష్ట్రంలో కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలు గృహనిర్మాణార్థం రు 75 లక్షలు అప్పు కావాలంటే, మంజూరయింది 18 లక్షల 75 వేలు మాత్రమే.

జీవితభీమా సంస్థ వారివద్ద కోటి రూపాయలు అప్పు తీసుకొని మధ్యరకం ఆదాయం వారి ఇళ్ళ స్కీముకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి సంవత్సరం పైగా అయింది. కాని, ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా కట్టినట్లు కన్పడదు.

వీటన్నిటికీతోడు ఇళ్ళస్థలాలకు, ఇసుము, సిమెంటు, కలప వగైరా గృహనిర్మాణ పరికరాలకు ధరలు విపరీతంగా పెరగటంవల్ల కూడా తగినన్ని ఇళ్ళు తయారుకావడంలేదు.

ఇసుము, ఉక్కు ఎక్కువగా సప్లయి అవుతున్నట్లు ఒకపక్క చెబుతూ వుంటారు. ఇంకోపక్క విపరీతమైన ధరలకు బ్లాక్ మార్కెట్ సాగుతూనే వుంది. ఇళ్లు ఎక్కువగా కట్టించాలని ఒకపక్క గృహనిర్మాణ శాఖవారు పథకాలు వేస్తున్నారు. ఇంకోపక్క సిమెంటుకు ధరలు పెంచుతూనే వున్నారు.

ఇళ్ళస్థలాలకు ధరలు పెరగకుండా చూడాలని ఒక ఆలోచన. అందుకుగాను చట్టాలు తెస్తున్నామనీ, ఇళ్ళ స్థలాలు స్వాధీనం చేసుకుంటామనీ ప్రచారం. కాని క్రియమాత్రం కానరాదు.

ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఈ లోపాలన్నిటినీ సరిచేసినప్పుడే ఇళ్ల సమస్య ఎంతో ఒకంత మెరుగవడానికి ఆస్కారముంటుంది.

ఇది లేకుండా, ఏటా ఎన్నిసార్లు గృహనిర్మాణ మంత్రుల సభలుజరిపినా ఆశించిన ఫలితం కలగటం అసంభవం.

మొన్నటివరకూ హైద్రాబాదులో సమావేశమైన అఖిల భారత గృహనిర్మాణ మంత్రుల సభలో తీర్మానాలు బాగుండకపోలేదు.

సరిసమైన ధరలకు స్థలాలు దొరికేటట్లు చేయాలనీ, రుణ సౌకర్యాలు అధికం చేయాలనీ గృహనిర్మాణ పరికరాలకు ధరలు తగ్గించాలనీ, పారిశ్రామిక యజమానులచే కార్మికులకు ఇళ్లు కట్టించాలనీ చేసిన ఆలోచనలు మంచివే.

కాని ఇవన్నీ అమలు జరగాలిగదా!

కేరళ బిల్లులను రాష్ట్రపతి వెంటనే ఆమోదించాలి

ప్రధాని నెహ్రూకు కేరళ మాజీ న్యాయశాఖా మంత్రి శ్రీ కృష్ణయ్యరు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 7

కేరళ శాసనసభ ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం సత్వరం ఇచ్చేటట్లు చూడాలనీ, ముఖ్యంగా వ్యవసాయదారుల రుణనివారణ చట్టాన్ని వెన్వెంటనే అమలు జరుపాలనీ కేరళ మాజీ న్యాయశాఖా మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ ప్రధాని శ్రీ నెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కృష్ణయ్యర్ మొన్న బుధవారం నాడు ప్రధానినెహ్రూను కలుసుకొని ఈ బిల్లులద్వారా ఉద్దేశ్యించిన సంస్కరణలు వెంటనే అమలు జరిగేటట్లు చూడాలన్నారు.

తిరువాన్కూర్, కొచ్చిన్ బ్యాంకర్ల సంఘంవారు ఈ రుణనివారణ బిల్లును అమలుజరుపవద్దంటూ ఒక విజ్ఞప్తిచేశారని, అందువలననే బిల్లు ఆమోదం ఆలస్యం చేస్తున్నారనీ తెలుస్తూంది. కాంగ్రెస్ పార్లమెంటుసభ్యుడు శ్రీ జార్జి థామస్ ఈబ్యాంకు సంఘ అధ్యక్షుడు. ఈయనే స్వయంగా ఈ రాయబారాన్ని నడిపారట.

కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగా కేరళ ప్రతిపక్షాలు ఆందోళన జరిపిన సమయంలో తిరువాన్కూరు-కొచ్చిన్ బ్యాంకు యజమానులు రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన రుణానికి చందా యివ్వబోమని బెదరించారు. అందువలన నంబూద్రిపాద్ మంత్రివర్గం అపుడు రుణం ప్రకటించకుండా మానవలసివచ్చింది. కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని తొలగించడంతోనే గవర్నరు సలహాదారుల ప్రభుత్వం రు. 4 కోట్ల రుణం ప్రకటించడం, దానికి బ్యాంకర్ల సంఘం చందాయివ్వడం అందరికీ తెలిసిన విషయమే.

రాష్ట్రపతిఆమోదించవలసినబిల్లులలో కోర్టుఫీజు బిల్లుకూడాఉంది. కోర్టుఫీజు బిల్లువలన హరిజనులు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కోర్టు ఫీజు లేకుండానే దావాలువేయడానికి వీలవుతుంది. కార్మికుల వేతనాలు గురించిన కోర్టు వివాదాలు, పైదీలు చేయదలచుకున్నదావాటు మొదలైన వాటికి గూడా కోర్టుఫీజు ఉండదు.

మానవజాతి మనుగడకు సహకారం ఆవశ్యకత

డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధ

జలంధర్, నవంబరు 7

'విధ్వంసమా - సహకారమా'-ఈ రెండింటిలో ఏదో నొకదానిని ప్రపంచ మెన్నుకోవలసిన సమయ మాసన్నమైనదని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడిక్కడన్నారు.

జలంధర్ మునిసిపాలిటీ యిచ్చిన సన్మానపత్రానికి ఆయన జవాబు చెబుతూ ఆయుధీకరణ ప్రపంచాన్ని ఆత్మహత్యకు దారితీస్తుందన్నారు. అందువలన సహకార సిద్ధాంతాన్ని స్వీకరించడానికి ప్రపంచం ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు.

ఆయనింకా ఇలా అన్నారు:

అంతా సహకరించి కృషిచేయడం వైపే మానవజాతి మనుగడ ఆధారపడి వుంటుంది. ప్రపంచంలోని వివిధ దేశాలు సహకరించుకోవడంవలన అభివృద్ధి చెందగలవు. విజ్ఞాన శాస్త్ర రంగంలో నేడు సాధించబడుతున్న విజయాలను పరస్పర సహకారంతో మానవసంక్షేమానికి ఉపయోగించాలి. ప్రపంచంలో ప్రతి ఒక్కరికి తినడానికి తిండి, వుండటానికి వసతి, తగిన జీవన పరిస్థితులు వుండేటట్లు చూడటం మన విధి.

అంతకుముందు డాక్టరు రాధాకృష్ణ స్థానిక కన్యా మహావిద్యాలయం భవనాలను శంకుస్థాపన చేస్తూ స్త్రీల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఉద్బోధించారు. మానవజాతిలో సగభాగం వెనుకబడివుంటే తతిమ్మా సగభాగం అభివృద్ధి కూడా కుంటుపడుతుందన్నారు.

పారిస్ పోలీసులమీద ఆల్జీరియా ముస్లింలు కాల్పులు జరిపి ఒకపోలీసును హతమార్చారు.

ఆంధ్రప్రదేశ్ మోటారు కార్మిక ప్రతినిధులసమావేశం

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, నవంబరు 8

ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్స్పోర్టు వర్కర్సు ఫెడరేషన్ ప్రతినిధుల మహాసభ నేటి ఉదయం యిక్కడ హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రారంభమయినది.

మహాసభకు వివిధ జిల్లాలనుండి మోటారు కార్మిక యూనియన్ల తరఫున 100 ప్రతినిధులు హాజరయ్యారు. ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. వివిధయూనియన్లనుండి సందేశాలు వచ్చాయి.

మహాసభ కార్యక్రమం విజయం కావాలని ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ నయూప్రసాదుగారు తెలిపారు. ఇతరపనులవల్ల సమావేశానికి రాలేనందుకు వారు విచారం వెలిబుచ్చారు.

సమావేశానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, యం. ఎల్. ఎ., (ఫెడరేషన్ ఉపాధ్యక్షులు)అధ్యక్షత వహించారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ యం. యల్. అంజయ, ఇలాఅన్నారు:

"నాలాకాలంగా మోటారుట్రాన్సుపోర్టు కార్మికులు చేసిన ఆందోళన ఫలితంగా ఆంధ్ర జిల్లాల్లో బస్సు రూట్లను జాతీయం చేయటకై అంగీకరించి, ఇంతవరకు కృష్ణాజిల్లా రూట్లను ప్రభుత్వం వశం చేసుకొనింది. ప్రారంభ దశలో ప్రభుత్వ ప్రైవేట్ కార్మికులను ఆర్. టి. సి. లోకి తీసుకోలేదనీ, తెలంగాణాలో యున్న అదనపు కార్మికులతోనే జాతీయం జరిగిన రూట్లలో బస్సులను నడుపుతాయని ముఖ్యమంత్రిగారు ప్రకటించియుండిరి.

దీనివల్ల కార్మికుల్లో చాలా ఆందోళన చెలరేగినది. అప్పటికు ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్; కృష్ణా జిల్లా మోటారు వర్కర్స్యూనియన్ రాష్ట్ర ఫెడరేషన్వారూ ఐక్యంగా పోరాడి రూట్లలో పనిచేసిన కార్మికులకు ఉద్యోగాలు సాధించారు.

మొదటిదశలో తీసుకున్న రూట్లలోని దాదాపు కార్మికులందరనూ; విద్యార్హతలతో నిమిత్తం లేకుండా; ఆర్. టి. సి. లోకి తీసుకున్నారు. కాని చివరిఘట్టాన కార్మికుల రిక్రూటుమెంటు పద్ధతుల్లో కార్పొరేషన్ వారు అవకతవకలు చేశారు. దానివల్ల అనేకమంది నిరుద్యోగానికి గురైయ్యారు. ఇందులో జాతీయట్రేడ్ యూనియన్ వారుప్రవేశించి, ఆర్.టి.సి.కార్మికుల్లో పోటీ యూనియన్ను స్థాపించి వారిని చీలదీయాలన్న దృక్పథంతో కార్మికులను గంద్రగోళ పరచజూస్తున్నారన్నారు.

తర్వాత పనివాకిరి ఒకరోజు సమ్మెకు పిలుపు యివ్వవలసిరావటం, కొన్ని కోర్కెలపై ఒడంబడిక కుదరటం వివరించి కార్మికులు ఐక్యతగా వుండటం చాల అవసరమన్నారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు తరువాత అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

"ట్రాన్స్పోర్టు కార్మికులు యూనియన్ను బలపర్చుకుని, జాతీయంలో వచ్చే సమస్యలను విజయవంతంగా పరిష్కరించుకోవాలి. రూట్లలో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించి,ఆర్.టి.సి.లో చేర్పించవలసిన బాధ్యత యూనియన్లపై నుందన్నారు.

రాజకీయ భేదాభిప్రాయాల సాకుతో కార్మికుల్లో చీలికలు కలుగజేయువారిపై నిఘా యుంచాలి. రూట్లతో సంబంధంలేనివారు ఆర్. టి. సి. లో ఉద్యోగాలు సంపాదించుకుని, అనేక సంవత్సరాలుగా పని చేస్తూ వచ్చినవారిని నిరుద్యోగానికి గురిచేసే ప్రమాదంనుండి జాగ్రత్త వహించా"లని వారు హెచ్చరించారు.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు సమావేశంలో కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. జాతీయం చేయడంలో కలిగిన చిక్కులు, అనుభవాలు,ముందు జాగ్రత్తలుగురించి ఆయన అందులో వివరించారు. ప్రతినిధులు ఈ నివేదికపై చర్చిస్తున్నారు. (సమావేశం యింకా జరుగుతున్నది)

రాజకీయపార్టీల ఒడంబడికకు సూచన

శ్రీమన్నారాయణ ప్రకటన

గుర్గాన్, నవంబరు 7

వారి వారి పార్టీల లక్ష్యాలకోసం దౌర్జన్యదర్యలకు దిగకుండా ఉండేటట్లుగా దేశంలోగల పార్టీలన్నీ ఒడంబడిక చేసుకుంటేబాగుంటుందని, ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీమన్నారాయణ నేడిక్కడ చెప్పారు.

ద్రోణాచార్య యస్.డి. కాలేజిలో 'ప్రణాళికా చర్చను' ప్రారంభిస్తూ శ్రీమన్నారాయణ ఇంకా ఈవిధంగా చెప్పారు:

ప్రజాస్వామ్యంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థికవృద్ధికి దేశంలో దౌర్జన్యమూ, సంఘర్షణ అన్నవి ఆత్మహత్యాకరం.

జాతీయాభివృద్ధీ, ఆర్థిక ప్రణాళిక దృష్ట్యానూ, అంతర్జాతీయ దృష్ట్యానూ, తటస్థత, సహజీవన సూత్రాలనుసరించే భారతదేశ విదేశాంగనీతి సర్కారుది. శక్తివంతమైన ఏ కూటమితో సైనిక సంధులు చేసుకున్నా, ఆ పద్ధతివలన జాతీయవనరులు మరోవైపు మళ్లింపబడటమూ, అంతర్జాతీయ ఉద్రిక్తతా పెరుగుతాయి.

బొంబాయి విభజనపై కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 7

బొంబాయి విభజన సమస్యను పరిశీలించడానికై కాంగ్రెస్ కార్యవర్గం నవంబరు 9, 10 తేదీలలో ఇక్కడ సమావేశ మవుతుంది.

దేశీయ వ్యవహారాల మంత్రి పండిత పంత్ నాయకత్వానగల బొంబాయి కమిటీ కూడ నవంబరు 10 వ తేదీన ఇక్కడ సమావేశ మవుతుంది. విదర్భ నుండి కొందరు ప్రముఖ కాంగ్రెస్వాదులు ఈ సమావేశంలో పాల్గొని తమదృక్పథాలను వివరిస్తారు.

కాంగ్రెస్ కార్యవర్గం అధ్యక్షు ఎన్నికను గురించి కూడ చర్చించి తాత్కాలికంగా ఒక అవగాహన ఏర్పరచుకొంటుంది.

'ఉపాధ్యాయులు రాజకీయ పార్టీల పదవుల్లో ఉండరాదు'

కలకత్తాలో కేంద్ర సాంస్కృతిక మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ స్పష్టీకరణ

కలకత్తా, నవంబరు 7

ఉపాధ్యాయులు ఏ రాజకీయాభిప్రాయాన్నీ వెలిబుచ్చరాదని తానన్నట్లు పత్రికల్లో పడిన వార్త పూర్తిగా నిజంకాదని భారత సాంస్కృతికమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ పి.టి.ఐ. విలేకరితో చెప్పారు.

శ్రీ కబీర్ ఇంకా ఈవిధంగా చెప్పారు:

నిన్న కలకత్తాలో నేను ప్రిన్సిపాలుల, వైస్ ఛాన్సలరుల సభలో ప్రసంగించినప్పుడు, ఉపాధ్యాయులు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనగూడదనిచెప్పాను' అనగా ఉపాధ్యాయులు ఏ రాజకీయ సంస్థలోనూ ఒక పదవిని కలిగి ఉండకూడదనీ, పార్టీ టికెట్టుపై ఎన్నికల్లో పోటీ చేయరాదనీ నేను చెప్పాను' విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు రాజకీయాలను ప్రవేశపెట్టరాదనికూడా చెప్పాను.

మధ్య కలకత్తాలోవున్న ప్రాచ్య సంస్కృతీ పరిశోధనాసంస్థ నూతన భవనానికి, శ్రీ హుమాయూన్ కబీర్ నేడు శంకుస్థాపన చేశారు. ఈసంస్థ 175 ఏండ్లనుండి పనిచేస్తోంది.

ఈ భవన శంకుస్థాపన ప్రసంగంలో ఆయన యీ క్రిందివిధంగా ప్రసంగించారు:

ఈ సంస్థ 1784 సంవత్సరంలో స్థాపించబడింది. ఇది భారతదేశ చరిత్రలో నేగాక, ప్రపంచ చరిత్రలోనే ఒక ప్రముఖఘట్టం. ప్రపంచంలో ఒక పెద్ద ప్రాంతానికి సంబంధించిన సంస్కృతినీ నాగరికతనూ వ్యాఖ్యానించడానికి అనేకమంది పరిశోధకులు ఈసంస్థలో పనిచేసి, ఇతర ప్రజలకు ఈ ఖండం సంస్కృతిని వెదజల్లారు.

వ్యాపార లావాదేవీలలో కన్ననూర్ కాంగ్రెసు నాయకుల మధ్య కక్షలు

కన్ననూరు, నవంబరు 7

కలపవ్యాపారంలో ఆర్జించిన లక్షల ధనం పంచుకోవడంలో మలబారులోని కన్ననూర్ జిల్లా ప్రముఖ కాంగ్రెసువాదు లిద్దరి మధ్య పెద్ద తగాదా ఏర్పడింది. ఈ తగాదా ఇప్పుడు రచ్చకెక్కడంవలన వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంతంలో కాంగ్రెస్కు చెడ్డచిక్కు వచ్చి పడేటట్లు ఉన్నది

శ్రీ కే. దామోదరన్, శ్రీ శామ్యూల్ ఆరన్ అనే కాంగ్రెస్ ప్రముఖులిరువురు కలిసి జాయింటు వ్యాపారం చేశారు. శ్రీ ఆరన్ మాజీ ఎమ్. ఎల్. సి. కూడా; కొంత కాలానికి భేదాభిప్రాయాలు రావడం వలన 1954 ఆ ప్రాంతాల్లో వీరు విడిపోయారు. ఆ తరువాత ఇద్దరికీ మరీచెడిపోయింది. చివరకు శ్రీ ఆరన్ కోర్టుకెక్కారు. దామోదరన్ జమా ఖర్చులను తనిఖీ చేయడానికి అవకాశం యివ్వాలని దావా వేశారు. అనేక లక్షల రూపాయల మోసం జరిగిందని ఆరోపించారు. చాలాకాలం విచారణ జరిగిన తరువాత శ్రీ దామోదరన్ జమా ఖర్చులను తనిఖీ చేయడానికి ఆ ఆరన్ కు కోర్టువారు అవకాశం యిచ్చారు. దీనిపై శ్రీ దామోదరన్ హైకోర్టుకు అప్పీలు చేశారు. ఇటీవల జరిగిన విముక్తియుద్ధంలో ప్రముఖ పాత్రవహించిన శ్రీ అబ్రహాం దామోదరన్ తరఫున క్రింది కోర్టులో వాదించారు. హైకోర్టువారు క్రింది కోర్టు తీర్పుఖాయంచేశారు. జమా ఖర్చులను తనిఖీ చేయనివ్వవలసిందేనన్నారు. అందుపై శ్రీ దామోదరన్ సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు. సుప్రీంకోర్టు దామోదరన్ అప్పీలును కొట్టివేసింది. ఇట్టి పరిస్థితుల్లో శ్రీ దామోదరన్ జమా ఖర్చులను శ్రీ ఆరన్చే తనిఖీచేయనివ్వక తప్పదని అంటున్నారు.

శ్రీ దామోదరన్ కన్ననూర్ నూలుమిల్లుమేనేజింగ్ డైరెక్టరు. పలుకుబడిగల్గినవాడు. కాంగ్రెస్కు శ్రీ దామోదరన్, శ్రీ ఆరన్ ఇరువురూ బాగా డబ్బు యివ్వగల్గినవారు, ఇస్తున్నవారు కూడా.

ఈ తగవును ఏవిధంగానైనా సమసిపోయేటట్లు చేయాలని కేంద్ర మంత్రి శ్రీ కృష్ణమీనన్, శ్రీ యు. ఎన్. ఢేబర్, మెదలైన హేమాహేమీలందరూ ప్రయత్నించి ఏమీ ఫలితంలేక మాట్లాడకపోయారుకున్నారు. ఈ తగవులు ఇల్లాగే వుంటే కొద్దిరోజులలో రాసున్న ఎన్నికలలో కన్ననూరు జిల్లాకాంగ్రెసు చెడ్డచిక్కులో పడుతుందని అంటున్నారు.

పంచాయతీ సమితులు

(మొదటి పేజీ తరువాయి)

అనంతకోటిగారికి 14 ఓట్లు వచ్చినవి. ఉపాధ్యక్షుడుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీజయరామిరెడ్డిగారుఎన్నికయినారు.

ఒంగోలులో కాంగ్రెసు ఓటమి

ఒంగోలు పంచాయతీ సమితి ఎన్నికలలో అధికార కాంగ్రెసు వర్గమునకు చెందిన శ్రీ పోతల చెంచయ్యగారికిని, కాంగ్రెసు తిరుగుబాటు వర్గమునకు చెంది స్వతంత్రుడుగా కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్రుల అండతో పోటీ చేసిన శ్రీ కె. రాములింగారెడ్డికి పోటీ జరిగింది. శ్రీ రాములింగారెడ్డగారికి 21 ఓట్లు, శ్రీ చెంచయ్యగారికి 11 ఓట్లు వచ్చినవి. రాములింగారెడ్డి గెలిచారు.

ఉపాధ్యక్షుడుగా కమ్యూనిస్టులు, స్వతంత్రులు బలపరచిన శ్రీ మొలకల పల్లి శేషయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

మద్దిపాడు

ఒంగోలు తాలూకా మద్దిపాడు పంచాయితీ సమితి అధ్యక్షుడుగా శ్రీ మోపర్తి పున్నయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎర్రం కోటిరెడ్డిగారలు ఎన్నికయినారు. వీరు కాంగ్రెస్ అభ్యర్థులు.

నర్సాపూర్లోకాంగ్రెసుఓటమి

మెదక్ జిల్లా నర్సాపూర్ పంచాయతీ సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కమ్యూనిస్టుపార్టీ బలపర్చిన అభ్యర్థులు ఎన్నికైనారు. కాంగ్రెసు ఓడిపోయింది. పోటీ తీవ్రంగా జరిగింది.

ఎన్నికైనవారు: శ్రీ జగన్నాథరావు, శ్రీ నారాయణరెడ్డిగార్లు.

మంగళగిరిలోకాంగ్రెసుగెలుపు

గుంటూరుజిల్లా మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఆకుల ధర్మారావుగార్లు ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

వీరిద్దరూ కాంగ్రెస్ అభ్యర్థులు.

తాళ్ళూరు

గుంటూరుజిల్లా తాళ్లూరు పంచాయతీ సమితి అధ్యక్షులుగా శ్రీ సెలకుదిటి వెంకట్రావు (కాం), ఉపాధ్యక్షులుగా శ్రీ పూజిల వెంకయ్యగార్లు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడ్డారు.

పుట్లూరులో కాంగ్రెసు ఓటమి

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా పుట్లూరు పంచాయతీ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల్లో కాంగ్రెస్కూ, స్వతంత్రులకూ మధ్య తీవ్రమైన పోటీ జరిగింది.

స్వతంత్ర అభ్యర్థి శ్రీ వేణుగోపాల రెడ్డిని శ్రీ చల్లా సుబ్బారాయుడు (యార్. యల్. ఏ.), కమ్యూనిస్టుపార్టీ, యితర అభ్యుదయ కాముకులు బలపర్చారు.

శ్రీ గోపాలరెడ్డిగారికి 23 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. పి. వెంకట్రామిరెడ్డికి 19 ఓట్లు వచ్చాయి. అధ్యక్షుడుగా శ్రీ గోపాలరెడ్డిగారు ఎన్నికయినారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ కూన చిన్నరంగయ్యశెట్టిగారు ఎన్నికైనారు.

అంతకుముందు యీ క్రిందివారు సమితి సభ్యులుగా కో-ఆప్ట్ చేసికొనబడినారు.

శ్రీ శింగంపల్లె నారాయణప్ప, శ్రీ తిమ్మంపల్లె నారాయణ, శ్రీ శింగవరం అక్కన్న, శ్రీమతి వంకరలక్ష్మమ్మ, శ్రీ కె. పి. వెంకట్రామిరెడ్డి (కాం) కసిరెడ్డి లక్ష్మమ్మ (కాం) గార్లు.

ఈపూరు

గుంటూరుజిల్లా పిడుగురాళ్లతాలూకా ఈపూరు సమితి అధ్యక్షులుగా శ్రీ వజ్రాల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ మత్తిసేని మస్నెయ్యగారు ఎన్నికైనారు. ఇద్దరూ కాంగ్రెస్ అభ్యర్థులే.

పరవాడ

విశాఖజిల్లా అనకాపల్లి తాలూకా పరవాడ పంచాయతీ సమితికి అధ్యక్షులుగా శ్రీ కొయ్య అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ పయిలసన్యాసి నాయుడుగార్లు ఎన్నికయినారు.

చింతలపూడి

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి పంచాయతీ సమితికి క్రిందివారు కోఆప్ట్ చేసుకొనబడ్డారు

శ్రీమతి జె రామానమ్మ, శ్రీమతి యస్. చంద్రకాంతమ్మ, శ్రీ పి. రాఘులు, శ్రీ జి. సత్యం. శ్రీ కె. వి. రంగారావు, శ్రీ చీకటి వెంకట్రాఘయ్యగార్లు.

పరతగడ్

పరదన్నపేట: శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీ మాధవరావుగార్లు.

కోడకొండ: శ్రీ సోమా నరసింహారెడ్డి, శ్రీ వి. లక్ష్మిరెడ్డిగార్లు.

సరగం: శ్రీ బి. రంగనాయకులు (అభ్యర్థులు).

జనగాం: శ్రీ నరహరి, శ్రీ సీతారాంరెడ్డిగార్లు.

పర్కాల: శ్రీ పి. ధర్మారెడ్డి, శ్రీనివాసరెడ్డిగార్లు.

ములుగు: శ్రీ యం. కృష్ణ, శ్రీ జి. యల్. పాలగార్లు.

నల్లగొండ

సూర్యాపేట: శ్రీ రాజేశ్వరరావు, శ్రీ మత్తారెడ్డిగార్లు.

మెదక్

మీర్జాపూర్: శ్రీ రాందుందర్ రావు, శ్రీ మణిక్ రెడ్డిగార్లు.

సదాశివపేట: శ్రీ జె. రాంరెడ్డి, శ్రీ వీరప్పగార్లు.

విశాఖపట్నం

కశింకోట. శ్రీ మందపాటి శ్రీరామమూర్తి, శ్రీ యస్. సత్యనారాయణగార్లు.

అచ్యుతాపురం. శ్రీ కాకర్ల పూడి కుమారవెంకట సత్యనారాయణ రాజు, శ్రీ రెడ్డి సత్యనారాయణగార్లు.

పక్కపల్లి: శ్రీ యస్. సీతారామరాజు, శ్రీ కోపల స్వామిగార్లు.

పాయకరాపుపేట: శ్రీ చిక్కల రామారావు, శ్రీ దాసరి బుల్లివెంకట రాజుగార్లు.

పురుట్ల: శ్రీ రాజా సాగి సీతారామరాజు, శ్రీ బోలేరు గోర పాత్రుడుగార్లు.

నరసీపట్నం: శ్రీ అంకబాబు రెడ్డి నూకరాజు, శ్రీ మాకిరెడ్డి అప్పల నాయుడుగార్లు.

కొలుగుంట: శ్రీ గొట్లు కృష్ణం నాయుడు, శ్రీ మోటా సత్యనారాయణగార్లు.

పెలదుర్తి: శ్రీ బుద్ధ అప్పల నాయుడు (అధ్యక్షుడు),

సబ్బవరం: శ్రీ సాలపు అప్పల నాయుడు (అధ్యక్షుడు).

గుంటూరు

బాపట్ల: శ్రీ షేక్ మస్తాన్, శ్రీ కె. గాబ్రియేల్ గార్లు.

చక్కెర కోటాలు

ఎర్నాకులం, నవంబరు 7

చక్కెర విషయంలో కృత్రిమంగా ఏర్పడ్డ కరువును అరికట్టడానికిగాను, గత సంవత్సరపు వాడకాన్ని ఆధారం చేసుకొని ప్రతిరాష్ట్రానికి నిర్దిష్టమైన కోటాలు ఇవ్వబడ్డాయని కేంద్ర ఆహార మంత్రి శ్రీ థామస్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ప్రాథమిక విద్య ఖర్చు కేంద్రమే భరించాలి

అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సంఘాధ్యక్షుని సూచన

బొంబాయి, నవంబరు 7

**ప్రాథమిక విద

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పి.యల్.ఓ. అసభ్య ప్రవర్తన

విజయపురి, నవంబరు 6

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో యిటీవల రోడ్డులిర్జీవద్ద జరిగిన లారీ ప్రమాదంలో మరణించిన కార్మికుల నష్టపరిహారం సందర్భంలో, వారి వారసులను తీసుకొని ప్రాజెక్టు ఎంప్లాయీస్, మరియు కార్మికుల యూనియన్ అర్గనైజర్లు శ్రీ భాస్కరన్‌పిళ్ళై, కె. ఆర్. కె. రామస్వామి గారలు పి. యల్. ఓ. వద్దకు వెళ్ళారు.

యూనియన్ అర్గనైజర్లు ఆయనకు వచ్చిన విషయమై వివరించుతుండగా "మీతో మాట్లాడేదేలేదు. వాళ్ళతోనే మాట్లాడుకుంటాను. యూనియన్‌తో మాకు నిమిత్తంలేదు" అంటూ మాట్లాడాడు. దానిపై శ్రీ భాస్కరన్ శాంతంగానే విషయిస్తున్నప్పటికి వినకుండా "గెట్ అవుట్" అంటూ పి.యల్.ఓ. నాగేశ్వర్రావు కార్మికనాయకులను కసురుకున్నాడు.

యూనియన్‌తో సంబంధం లేకుండా వుంటే అమాయకులైన కార్మికులను మోసగించవచ్చునని, కార్యకర్తలు వెంటవుంటే అది సాధ్యం కాదనే కెడుపుమంటతోనే, తనఅక్రమ సంపాదనకు యూనియన్ కార్యకర్తలను ఆటంకంగా భావించి యీ విధంగా చేస్తున్నాడని తెలుస్తున్నది.

పి. యల్. ఓ. అనుసరిస్తున్న యిలాంటి అవినీతికరవైఖరిని ప్రభుత్వం మార్పించడమో కఠినచర్య తీసుకోవడమో చేయాలి. లేకున్న ప్రాజెక్టు జీవితం యీ పి. యల్. ఓ. మూలంగా కలుషిత మవుతుందనడానికి సందేహం లేదని యూనియన్ నాయకులు, కార్మికులు భావిస్తున్నారు. (వి. వి.)

జమ్మూ పర్వతశిఖరాలమీదనుంచి నవంబరు ఏడవ తారీకునుంచి పడగళ్ళ వానతో మంచు కురియడం ఆరంభమైనట్లుగా వార్తలు అందాయి.

రేడియో

మంగళవారం, నవంబరు 10

విజయవాడ

357.1 మీటర్లలో (840 కిలో పై)

ఉదయము: 6-30 సుప్రభాతము; ప్రసార వివరాలు, వాద్య సంగీతం; 6-40 భక్తిరంజని 7-0 తె. వా; 7-15 చిత్రపు సత్యాదేవి; 7-45 సంగీతశిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 హిందూస్థానీ సంగీత పాఠం; మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-0 ఉత్తమరావ్ పాటిల్; 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు; 1-50 తె. వా; 2-0 వయోలిన్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉ. వా; 2-20 ఉ. పా. (ఉర్దూ); 3-45 ఉ. పా. విద్యార్థులకు; సాయంత్రము: 6-0 స్థానికప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్య నందిని; 7-45 బాల బృందం పాటలు; 8-0 రామవరపు సుబ్బారావు: వీణ; 8-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు; 9-0 ఆం. వా; 9-15 అప్పకవులు; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 10-0 చిత్రపు సత్యాదేవి; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీటర్లలో (740 కిలో పై)

ఉదయము: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 చిత్రపు సత్యాదేవి (విజయవాడనుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 హిందూస్థానీ సంగీత పాఠం; మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-0 ఉత్తమరావ్ పాటిల్; 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు; 1-50 తె. వా; 2-0 వయోలిన్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉ. వా; 2-20 ఉ. పా. (ఉర్దూ); 3-45 ఉ. పా. విద్యార్థులకు; సాయంత్రము: 6-0 స్థానికప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 కన్నడ శ్రోతలకు; 7-0 తె. వా; 7-15 మరాఠీశ్రోతలకు 7-30 సాహిత్య నందిని; 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ); 7-50 ప్రసంగం (ఉర్దూ); 8-0 శ్రోతలు కోరిన పాటలు; 8-30 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి; 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (విజయవాడనుండిరిలే); 10-0 ఉత్తమరావ్ పాటిల్; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

42.02 మీటర్లలో (140 కిలో పై)

ఉదయము: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నము: 12-30 కార్మికులకు; 2-10 వయోలిన్: నిలయ విద్వాంసుడు; 2-20 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి; 3-45 ఉ. పా. విద్యార్థులకు; సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్య నందిని; 7-45 వీణ: నిలయ విద్వాంసులు; 8-0 శ్రోతలు కోరిన పాటలు; 9-15 శాస్త్రీయ సంగీతము; 9-30 (హై. ఎ వల); 10-30 సమాప్తి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

తిరుపతి, నవంబరు 7

1959 సెప్టెంబరు-అక్టోబరు నెలలో జరిగిన బి. ఏ; బి.యస్.సి; బి.యస్.సి (ఆనర్సు); బి.కాం. పరీక్షలలో ఈక్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైరి.

బి. ఏ. పరీక్షా ఫలితములు

పార్టు - I

ఇంగ్లీషు లేంగ్వేజి లిటరేచరు

ప్రథమశ్రేణి: ఎవ్వరులేరు.

ద్వితీయశ్రేణి: ఎవ్వరులేరు.

తృతీయశ్రేణి: 3 6 8 13 14 17 18 20 23 29 నుండి 31 36 37 39 42 55 నుండి 57 63 66 68 నుండి 71 73 76 78 83 84 86 91 95 96 100 08 11 నుండి 14 16 నుండి 18 52 55 59 60 68 69 77 79 82 84 93 94 98 99 206 09 10 17 20 21 25 26 28 29 31 34 77 82 84 85 88 90 92 93 96 98 301 నుండి 06 08 17 21 26 30 నుండి 32 39 46 48 49 52 55 57 నుండి 59 83 నుండి 85 89 నుండి 91 93 400 05 09 14 24 నుండి 26 28 29 91 95 98 503 05 నుండి 08 11 19 22 నుండి 26 28 29 39 42 44 47 48 51 52 58 60 86 88 92 97 99 నుండి 602 06 నుండి 09 12 16 22 36 37 43 45 46 77 79 నుండి 81 83 84 88 నుండి 90 92 97 709 11 12 16 నుండి 18 22 నుండి 25 30 34 35 38 39 42 43 45 నుండి 48 50 నుండి 52 55 801 నుండి 04 10 నుండి 12 16 నుండి 19 21 25 నుండి 28 30 నుండి 32 38.

పార్టు II సెకండ్ లేంగ్వేజి

ప్రథమశ్రేణి: ఎవ్వరులేరు

ద్వితీయశ్రేణి: 3 మాత్రమే

తృతీయశ్రేణి: 1 2 5 6 9 12 నుండి 17 20 నుండి 23 25 26 32 నుండి 34 46 నుండి 50 52 53 121 నుండి 23 26 28 29 49 52 54 నుండి 60 63 66 నుండి 68 72 73 75 87 నుండి 89 91 241 నుండి 52 77 309 10 12 17 నుండి 21 26 29 30 32 35 నుండి 37 42 45 48 49 53 54 67 68 70 నుండి 73 76 77 431 నుండి 35 38 40 నుండి 43 46 47 49 51 52 54 55 503 07 09 నుండి 11 17 19 31 నుండి 36 62 63 65 నుండి 68 70 నుండి 75 87 89 93 97 99 నుండి 604 06 07 10 11 14 నుండి 17 19 నుండి 22 24 నుండి 27 29 36 నుండి 38 42 44 46 47 50 65 67 73 75 757 నుండి 59 61 నుండి 65 68 69 98 801 నుండి 03 08 10 నుండి 12 14 22 24 40 42 నుండి 48 51 52 54 నుండి 63 76 77.

పార్టు - III గ్రూపులు

గణితము గ్రూపు - 1

ప్రథమశ్రేణి: 778 864.

ద్వితీయశ్రేణి: 35 36 137 367.

తృతీయశ్రేణి: 37 39 40 46 47 130 33 39 42 79 253 56 368 457 589 772 773 777 779 817 866 868 869.

గ్రూపు II గణితము (మైన్)తో ఫిజిక్సు (సబ్సిడరీ)

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: లేరు.

తృతీయశ్రేణి: 459 మాత్రమే.

గ్రూపు II జూఆలజీ (మైన్)తో కెమిస్ట్రీ (సబ్సిడరీ)

ప్రథమశ్రేణి; లేరు.

ద్వితీయశ్రేణి: 465 మాత్రమే.

తృతీయశ్రేణి: 463 464.

గ్రూపు II_డి. జూఆలజీ (మైన్)తో బోటనీ (సబ్సిడరీ)

ప్రథమశ్రేణి: 321 మాత్రమే.

ద్వితీయశ్రేణి: 360 మాత్రమే.

తృతీయశ్రేణి: 319 320 370.

గ్రూపు IV హిస్టరీ అండ్ ఎకనామిక్సు - హిస్టరీ (మైన్)

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: లేరు.

తృతీయశ్రేణి: 466 580 591.

గ్రూపు V హిస్టరీ అండ్ ఎకనామిక్సు - ఎకనామిక్సు (మైన్)

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: 577 734 793 872.

తృతీయశ్రేణి: 43 45 49 51 నుండి 53 145 46 48 52 54 నుండి 56 58 81 నుండి 86 88 నుండి 91 262 నుండి 64 67 నుండి 69 72 82 314 నుండి 16 23 25 నుండి 27 29 63 66 71 నుండి 75 77 468 నుండి 73 75 77 79 81 నుండి 84 87 88 91 94 96 523 నుండి 29 32 నుండి 37 78 నుండి 83 85 97 600 01 06 07 651 నుండి 654 56 58 59 64 67 68 71 73 నుండి 75 781 నుండి 83 86 87 89 90 96 97 823 70 71 73 నుండి 75.

గ్రూపు VI తెలుగు - ఎర్లి సౌత్ ఇండియన్ హిస్టరీ

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: లేరు.

తృతీయశ్రేణి: 608 మాత్రమే.

ఖమ్మంజిల్లాపరిషత్తు ప్రతిపక్షాలకు దక్కనీ రాదని ఆలోచనలు?

ఖమ్మ, నవంబరు 7

ఖమ్మం జిల్లాలో నాలుగు పంచాయతీ సమితులు ఏడు నాన్ బ్లాకు ప్రాంతాలు ఏర్పాటైవున్నవి. ఇప్పటికి ఎన్నికలు జరిగిన నాలుగు పంచాయతీ సమితులల్లో రెండు కమ్యూనిస్టులకు, ఒకటి స్వతంత్రపార్టీకి వచ్చాయి. ఒక్క సమితి మాత్రమే కాంగ్రెసుకు దక్కింది. మిగతా 7 నాన్ బ్లాకు ప్రాంతాలనుంచి ఒక్కొక్క సభ్యుడు జిల్లా పరిషత్తుకు ఎన్నుకోబడవలసివున్నది. ఈ ఏడింటిలోనూ ఎక్కువ భాగం ప్రతిపక్షాలకు దక్కే సూచనలున్నవి. ఈ 11 మంది సభ్యులతోపాటు జిల్లా పరిషత్తులో సభ్యత్వం కలిగివున్న జిల్లాలోని శాసన సభ్యులల్లోను, పార్లమెంటు సభ్యులల్లోను కాంగ్రెసుకు, ప్రతిపక్షాలకు సమానమయిన బలంవుంది.

ఇదంతా చూచిన తరువాత జిల్లా పరిషత్తు తమకు దక్కదని కాంగ్రెసు నాయకులకు కంగారు పుట్టి ఎలాగైనా జిల్లా పరిషత్తును ప్రతిపక్షాలకు దక్కనీయకుండా చేయాలని హైదరాబాద్ పరుగెత్తి తమ దైన్యస్థితిని మంత్రులకు మొరపెట్టుకున్నారని తెలుస్తున్నది.

ఈజిల్లాతో ఏ నాడూ ఎలాంటిసంబంధం లేని శాసన మండలి సభ్యులను, రాజ్యసభ సభ్యులను నల్గురైదుగురిని ప్రభుత్వంచే నామినేట్ చేయించి తద్వారా జిల్లా పరిషత్తును కాంగ్రెసుకు దక్కించేట్లుగా ఆలోచనలు సాగుతున్నాయని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో శాసనమండలి సభ్యులను, రాజ్యసభ సభ్యులను ఆ యా జిల్లా పరిషత్తులకు నామినేట్ చేసే సందర్భంలో వారు ఆ జిల్లాలో నివసిస్తున్నవారైతే మాత్రమే అలా నామినేట్ చేస్తామని పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తు బిల్లు శాసనసభలోను; సెలక్టు కమిటీలోను చర్చ జరుగుతున్న సందర్భంలో మంత్రులు వాగ్దానం చేసివున్నారు. ఇంత త్వరలోనే పార్టీ స్వార్థంకొరకు జరుగుతున్న ఈ ఆలోచనలు ప్రజలను ఆశ్చర్య పరుస్తున్నాయి. (వి. వి.)

బి. యస్. సి పరీక్షా ఫలితాలు

పార్టు I ఇంగ్లీషు

2 3 6 9 నుండి 13 15 నుండి 17 19 21 22 25 31 నుండి 34 36 68 73 నుండి 82 86 88 90 116 17 20 21 23 25 నుండి 33 36.

పార్టు II ఏ-మైన్ సబ్జెక్టులు

ప్రథమశ్రేణి: 40 44 45 47 92 114 139 140.

ద్వితీయశ్రేణి: 37 48 137.

తృతీయశ్రేణి: 38 41 43 46 50 51 93 95 నుండి 98 101 04 07 10 నుండి 12 38 41 43 నుండి 45 48.

పార్టు II బి సబ్సిడరీ సబ్జెక్టులు

ప్రథమశ్రేణి: 40 మాత్రమే

ద్వితీయశ్రేణి: 37 45 137 139

తృతీయశ్రేణి: 43 44 46 నుండి 48 50 54 56 57 63 64 92 100 01 03 04 06 13 14 16 17 40 41 43 నుండి 45 49 52 నుండి 58 61 62 64.

బి. యస్. సి. (ఆనర్సు) పరీక్షా ఫలితాలు

పార్టు - II సబ్సిడరీ సబ్జెక్టు

గణితము

ప్రథమ శ్రేణి: లేరు.

ద్వితీయ శ్రేణి: లేరు.

తృతీయ శ్రేణి: 2, 4.

కెమిస్ట్రీ

ప్రథమ శ్రేణి: లేరు.

ద్వితీయ శ్రేణి: లేరు.

తృతీయ శ్రేణి: 1 మాత్రమే.

బోటనీ

ప్రథమ శ్రేణి: లేరు.

ద్వితీయ శ్రేణి: లేరు.

తృతీయ శ్రేణి: 3 మాత్రమే.

బి. కాం. పరీక్షా ఫలితాలు

పార్టు - I (ఇంగ్లీషు)

ప్రథమ శ్రేణి: లేరు.

ద్వితీయ శ్రేణి: లేరు.

తృతీయ శ్రేణి: 1 నుండి 3 5 నుండి 7 10 11 13 15 18 19.

పార్టు - II [హిందీ]

ప్రథమ శ్రేణి: లేరు.

ద్వితీయ శ్రేణి: 2 మాత్రమే.

తృతీయ శ్రేణి: 1 4 నుండి 6 8 21 నుండి 24 26 27.

పార్టు III ఆప్షనల్ సబ్జెక్టులు

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: లేరు.

తృతీయశ్రేణి: 30 32.

"ఎ" గ్రూపులో ప్యాసైనవారు మాత్రమే

29 34 39 40.

"బి" గ్రూపులో ప్యాసైనవారు మాత్రమే

7 35 41 నుండి 43 45 46.

వ్యవసాయ కార్మిక సంఘానికి ఒకరోజు శ్రమదానం చేయండి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 7

వ్యవసాయ కార్మిక సంఘ నిధికి వ్యవసాయ కార్మికులందరూ ఈకోతల సమయంలో ఒక రోజుశ్రమను దానం చేసి సంఘాన్ని ఆర్థికంగా బలపరచవలసిందిగా కోరుతూ ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గుంటూరుబాపనయ్య ఎం.ఎల్.సి., కార్యదర్శి శ్రీ తురిమెళ్ళ గోవిందయ్య గార్లు నేడొక విజ్ఞప్తి చేశారు.

దానిలో యిలా వుంది:

"దాదాపు ఇరవై సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై వ్యవసాయ కార్మిక సంఘం పనిచేస్తూవుంది. కూలి రేట్లు పెరుగుదలకు, బంజరు, ఇండ్లస్థలాలు, కౌలుదార్లు మొదలుగాగల సమస్యలపై వ్యవసాయ కార్మికుల నైక్యపర్చి అనేక పోరాటాలు సాగించిన ఫలితంగా అది వ్యవసాయ కార్మికుల విశ్వాసాన్ని చూరగొన్న ఏకైక సంస్థగా రూపొందింది.

కాని అధికారంలోవున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల ఆర్థిక, సాంఘిక, రాజకీయ హక్కులపై దాడి ప్రారంభించుతున్నాయి. వ్యవసాయ కార్మికుల సమస్యలపరిష్కారానికిచిత్తశుద్ధితో వ్యవహరించుటలేదు. కూలి, పాలేరుజీతాలు తగ్గించటం, వడ్డీ వ్యాపారం, జట్టీలు, నాగులు, వెట్టిచాకిరిగాగల పద్ధతులు ద్వారా వేద ప్రజానీకాన్ని పీడించడానికి భూస్వామికవర్గం చేస్తున్న ప్రయత్నాలకు నేటి ప్రభుత్వాలు ఆమోదముద్ర వేస్తున్నాయి. బంజరు భూములను పంచడానికి తిరస్కరించడం, లంకభూములను వేలంవేసి పేదలను కొల్లగొట్టడానికి వెనుదీయడంలేదు. ఇక భూసంస్కరణలు సరేసరి.

ఈ విధంగా భూస్వాములు, ప్రభుత్వమూ వ్యవసాయ కార్మికులపై తలపెట్టిన దాడిని తట్టుకుని పేదల ప్రయోజనాలను కాపాడడానికి తీవ్రమైనకృషి సల్పవలసివుంది. వ్యవసాయ కార్మికుల నందరిని సంఘటితపర్చి సంఘాన్ని యింకా బలపర్చుకోవలసిన అగత్యముంది.

ప్రతి సంవత్సరం వరికోతల సందర్భంలో వ్యవసాయ కార్మిక సంఘానికి ఒకరోజు శ్రమచేసి వచ్చిన డబ్బును నిధిగా యిచ్చే సంప్రదాయం వుంది. అందువలన వ్యవసాయ కార్మికులు ఆ ప్రకారం యీ సంవత్సరం కూడా కోతల కోయడం, కట్టెకోత మొదలుగాగల పనుల సందర్భంలో ఒకరోజు శ్రమదానంద్వారా వచ్చిన డబ్బును సంఘనిధికిగాను సమర్పించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంలో వచ్చిన చీలికలను అధిగమించి వ్యవసాయ కార్మికులరాజకీయమైన సంఘ నిధికిగాను ఒక రోజు శ్రమదానం చేసి సంఘానికి తోడ్పడవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాము."

అష్టుడే కొన్నీ చోట్ల సన్నాహాలు

గుంటూరు, నవంబరు 6

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు శ్రీ కసుకుర్తి మాలకొండయ్య గారి అధ్యక్షతను గుంటూరులో యీనెల 1 వ తేదీన జరిగింది. సమావేశానికి ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తురిమెళ్ళ గోవిందయ్యగారు హాజరయ్యారు.

పోగాకు కార్మికులందరికి ఫ్యాక్టరీ ఆక్టు వర్తింపజేయాలనే మహజర్లపై పొగాకు ప్రాంతమంతటా సంతకాలు సేకరించాలని నిర్ణయించారు. ఆ సంఘ నిధికై అన్ని తాలూకాలలోను ఒక రోజు శ్రమదానం చేయరుచాలని తీర్మానించారు. అలాగే వరికోతల సందర్భంలో రేపల్లె, తెనాలి, బాపట్ల, గుంటూరు తాలూకాలలో వ్యవసాయ కార్మికోద్యమం వున్నదన్ని గ్రామాలలోను సంఘ నిధికిగాను వరికోయించిరు. 4000 లకు తగ్గకుండా నిధిని సేకరించాలని కార్యక్రమం తీసుకున్నారు. అందుకుగాను వివిధ తాలూకా సంఘాల కార్యనిర్వాహక వర్గాల సమావేశాలు జరుపాలని తీర్మానించారు.

దివితాలూకాలో

దివితాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ మురాల కృష్ణమూర్తిగారి అధ్యక్షతను పురిటిగడ్డలో 3 వ తేదీన జరిగింది.

సంఘాన్ని బలపర్చుకోవలసిన అవసరాన్ని గూర్చి, సంఘనిధుల సేకరణకై వరికోతలు కోయవలసిన అవసరాన్ని గూర్చి జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ సనకా బుచ్చికోటయ్య, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తురిమెళ్ళ గోవిందయ్యగార్లు వివరించారు.

అనంతరం సమావేశానికి హాజరైన సభ్యులు 15 గ్రామాలలో రు 1100 బు వరకు వరికోతలు కోయించే బాధ్యతను తీసుకున్నారు. మరో వెయ్యి రూపాయలు సంఘ నిధికిగాను కోతలు కోయించాలని తీర్మానించారు. వరికోతల సందర్భంలో వివిధ గ్రామ సంఘ బాధ్యులు ఆయా గ్రామాలలోని కమ్యూనిస్టుపార్టీ బాధ్యులు సహకారంతో కోతల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్ణయించారు.

పంచాయతీ ఎన్నికల ఫలితాలు

గుడివాడ, నవంబరు 7

గుడివాడ తాలూకా పురుటూరు పంచాయతీకి ఈ దిగువ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు మన్నే సత్యనారాయణ, గరిమెళ్ళ కృష్ణారావు, (అభ్యర్థులు), కలకోటి రంగారెడ్డి, కళ్ళేపల్లి వెంకటేశ్వరరావు, వీకుల రాఘవులు (క), సూదులగుంట ఏసు వరప్రసాద్ (క), వీరాబత్తిన కోటేశ్వరరావు, శ్రీమతి కురదేటి రామాంజమ్మ.

పొండ్రపాడు

బాపట్ల తాలూకా పొండ్రపాడు పంచాయతీకి, శ్రీయుతులు దేవిరెడ్డి వెంకటేశ్వర్లు (అభ్యర్థులు), దేవిరెడ్డి వీరయ్య, షేక్ భాషింసాహెబు, షేక్ ఖాజాసాహెబు, దేవిరెడ్డి అంకమ్మ, ఎ. యల్లమందు, శ్రీమతి తోట ఆదెమ్మగార్లు.

కోసూరు

దివి తాలూకా కోసూరు పంచాయతీకి శ్రీయుతులు గుత్తికొండ గోపాలరావు, బోరుగోటి వెంకటస్వామి రాజు, మోతుకూరి వసంతరావు, చిందా వేణుగోపాలరాజు, కాటూరి బాలకోటయ్య, తుమ్మల చిట్టిబాబు, గుత్తికొండ వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ శేషాద్రిగార్లు ఎన్నికయ్యారు. 3 వార్డులో తండ్రి కొడుకుల మధ్య తీవ్ర పోటీ జరిగింది. కుమార్డు గెలిచాడు.

బేతపూడి

రేపల్లె తాలూకా బేతపూడి పంచాయతికి యీ క్రిందివారు ఎన్నిక అయ్యారు.

శ్రీయుతులు వేములపల్లి వెంకట నరసింహరావు (అభ్యర్థులు) పర్చూరి వెంకటేశ్వరరావు, పర్చూరి వెంకట కృష్ణయ్య, కేసన వెంకయ్య, మడితి పూడి గోపాలకృష్ణయ్య, బెల్లంకొండ వెంకటసుబ్బయ్య, బేతపూడి దుర్గయ్య, కనపర్తి చంద్రయ్య, శ్రీమతి గుమ్మడి వనకుమారిగార్లు.

పంచాయతీ అధ్యక్షుల శ్రీ సభ్యురార్రెడ్ల ఎన్నిక

మునగాల పరగణా (హుజూర్ నగర్ తాలూకా) గ్రామాలలో ఈ క్రిందివారు ఆయాగ్రామ పంచాయతీలకు అధ్యక్షులుగా యెన్నికైనారు. (వీరంతా కమ్యూనిస్టుపార్టీకి చెందిన వారు.)

మునగాల: శ్రీ ఉప్పల లక్ష్మారెడ్డిగారు.

రేపాల: శ్రీ సుంకర లక్ష్మీనరసయ్యగారు.

మాధవరం: శ్రీ బోళ్ళ రామిరెడ్డిగారు.

ఆకుపాముల: శ్రీ వల్లపురెడ్డి వెంకటరెడ్డిగారు.

శింగవరం: శ్రీ చుండూరు రామారావుగారు.

జిన్నూరు: పశ్చిమ గోదావరిజిల్లా జిన్నూరు పంచాయతీకి శ్రీ సభ్యురాలుగా శ్రీయుత అద్దేపల్లి శుభరత్నావతిగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ వాలీబాల్ జట్టు

విజయవాడ, నవంబరు 7

నాగపూర్‌లో జరుగబోయే అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టులో ఈ క్రిందివారు ఎన్నుకోబడ్డారు. శ్రీ పి. వి. రమణారావు (కెప్టెన్) సి. హెచ్. కృష్ణమూర్తి, సి. హెచ్. నరహరిరావు, జి. గోపీచంద్, కె. సూరారెడ్డి, పి. శ్రీనివాసరావు, కె. నాగేశ్వర్రావు, అబ్దుల్ రహమాన్ ఖాన్, కె. రాజారావు, సి. హెచ్. శోభనాచలం, కె. రంగారావు, బి. సాంబరాజుగార్లు.

ఈ పోటీల్లో మొదటి పదిమందే మాత్రమే పాల్గొంటున్నారు. శ్రీ యం. వి. సూర్యప్రకాశరావు జట్టు మేనేజరుగా వెళ్ళారు.

శ్రీ తురిమెళ్ళ గోవిందయ్యగార్లు వివరించారు.

అనంతరం సమావేశానికి హాజరైన సభ్యులు 15 గ్రామాలలో రు 1100 బు వరకు వరికోతలు కోయించే బాధ్యతను తీసుకున్నారు. మరో వెయ్యి రూపాయలు సంఘ నిధికిగాను కోతలు కోయించాలని తీర్మానించారు. వరికోతల సందర్భంలో వివిధ గ్రామ సంఘ బాధ్యులు ఆయా గ్రామాలలోని కమ్యూనిస్టుపార్టీ బాధ్యులు సహకారంతో కోతల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్ణయించారు.

లేఖలు

యస్. యస్. యల్. సి. పరీక్షల దరఖాస్తులు

ఆర్యా,

1960 మార్చిలో యస్. యస్. యల్. సి. పరీక్షకు కూర్చునే ప్రయివేటు విద్యార్థులు అపరాధ రుసుము లేకుండా పరీక్షకు కట్టే ఆఖరు తేదీ అక్టోబరు 20 అనీ, రెండు రూపాయల అపరాధ రుసుముతో కట్టే ఆఖరు తేదీ నవంబరు 2 అనీ, అక్టోబరు 15 తేదీ గల గెజెట్‌లో ప్రకటించారు.

ఈ గెజెట్ చందాదారులకు నవంబరు 5 న గాని అందలేదు. పోనీ యీ విషయం సకాలంలో ప్రకటించారా అంటే అదీలేదు. కనుక యీ సంగతి తెలియక ఆశాభంగంపొందిన అభ్యర్థులు అనేకమంది వున్నారు. ఈ లోటును గమనించి అధికారులు యస్. యస్. యల్. సి. ప్రైవేటు విద్యార్థుల దరఖాస్తులు పంపే తేదీని యీయేడు ప్రత్యేకంగా నవంబరు 20 వరకైనా పొడిగించినచో న్యాయంగా వుండునని నా మనవి.

నిడమర్తి సత్యనారాయణమూర్తి,
అధ్యక్షుడు, ఆంధ్ర గురుకుల
అధ్యాపక సంఘం, గుడివాడ.

కలిక్కాయల కండ్రిగ స్మశానం

ఆర్యా,

సూళ్ళూరుపేటతాలూకా తనియలి గ్రామ సమీపంలోవున్నకలిక్కాయల కండ్రిగలో 25 హరిజన కుటుంబాలు 12 ఏనాది కుటుంబాలు వున్నవి. వారికి దాదాపు అరయెకరము స్మశాన భూమి యుండినది. దానిని గ్రామ పెద్దలకు తెలుపుతూ మావళ్ళపాడు గ్రామకాపురస్తుడు కాటూరు కిష్టమ్మ అనే రైతు ఆక్రమించి సాగుచేయుచున్నాడు. పేదహరిజనులు ఏనాదులు శవాలను పాతిపెట్టడానికి అనేక యిబ్బందులు పడుచున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పంటనే వారికి సహాయం చేయాలని కోరుచున్నాను.

కె. యం. స్వామి
తాలూకా హరిజనసంఘం అధ్యక్షుడు,
సూళ్ళూరుపేట.

మూసీ ప్రాజెక్టు కార్మికసంఘ స్థాపన

తాత్కాలిక కరువుభత్యం యివ్వాలని అభ్యర్థన

హైద్రాబాదు, నవంబరు 5

మూసీ ప్రాజెక్టు క్యాంపులో శ్రీ బి. ధర్మభిక్షం (ఎం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను ప్రాజెక్టు ఉద్యోగుల, కార్మికుల సమావేశం జరిగింది.

శ్రీ ధర్మభిక్షంగారు యూనియన్ అధ్యక్షులుగా, శ్రీ కల్లు రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ భాస్కరాచారి, శ్రీ కృష్ణారావుగారలు కార్యదర్శులుగా మరొక 12 మంది సభ్యులతో కార్య నిర్వాహక వర్గం ఏర్పర్చబడింది. ఏడుగురు సభ్యులను ఇతర సెక్షనుల నుండి తీసుకొనుటకు అధ్యక్ష కార్యదర్శులకు అధికారమిస్తూ తీర్మానించారు.

యూనియన్‌కు "మూసీప్రాజెక్టు ఎంప్లాయిస్ అండ్ లేబరు యూనియన్" అనేపేరును దీని కార్యాలయం ప్రాజెక్టులో వుండాలని కూడా నిర్ణయించారు.

తర్వాత క్రింది తీర్మానం చేశారు.

"మూసీ ప్రాజెక్టు నిర్మాణార్థమై ఉద్యోగులను నియమించేటపుడు (1954-55 లో) జీతం, అలవెన్సు వేరువేరుగా మాపారు.

1958 లోను, 59 లోనూ అలవెన్సు జీతాలు వేరుగ గాకుండా మొత్తంగా చూపి నియమించారు. ఇది సరికాదు. పైరెండు పద్ధతుల్లోనూ నియమించిన ఉద్యోగులకు ఇతర ప్రాజెక్టులలో యిచ్చబడుతున్నట్టుగ రు 8 లు తాత్కాలిక కరువుభత్యం ఇవ్వటంలేదు. ఇకనైనా ఆ రు 6 లు తాత్కాలిక కరువుభత్యం యివ్వాలి"

గత రెండేండ్లలోను తుఫానులవల్ల జరిగిన నష్టానికు వెంటనే పరిహారం యిప్పించాలని చీఫ్ యింజనీరును కోరుతూ మరో తీర్మానంచేశారు.

సభలు సమావేశాలు

నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 12, 13 తేదీలలో చినమల్లం గ్రామంలో జరుగుతుంది. 12 వ తేదీ పగలు 2 గంటలకు సమావేశం ప్రారంభమగును. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం 11 వ తేదీ పగలు 2 గంటలకు కొడమంచిలిలో జరుగుతుంది.

* * *

నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నవంబరు 11 వ తేదీ ఉదయం 11 గంటలనుండి నూజివీడులో జరుగుతుంది.

ఒంగోలు సబ్‌యిన్‌స్పెక్టు దౌర్జన్యాలు

ఆర్యా,

రిక్షాత్రొక్కుకొని జీవించు కార్మికులపైన ఒంగోలు సబ్‌యిన్‌స్పెక్టరు గారి దౌర్జన్యములు చెప్పనలవి గాకున్నవి. రోడ్డుకు ప్రక్కగా రిక్షా పెట్టుకొని వున్నవాళ్ళను పట్టుకొని బెల్టు ఊడదీసి కొట్టడం, చేతితో బాదటం తర్వాత స్టేషన్‌కు తీసుకొనిపోయి కేసులు బనాయించడం మామూలైనది.

ఇది న్యాయము కాదని దారిని పోయేవారు అంటే వారిని కూడా దుర్భాషలాడు చున్నారు. ఈయన దెబ్బకు రిక్షావారు రిక్షాలు తొక్కుటకు భయపడు చున్నారు. గుంటూరుజిల్లా డి. యస్. పి. గారూ, పోలీసు యిన్‌స్పెక్టరు జనరలుగారూ త్వరగా తగిన చర్యలు గైకొనవలయునని ప్రార్థించుచున్నారు.

ఇట్లు,
ఒక రిక్షా కార్మికు

లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయ సంస్థలు

పరిశ్రమల సహకార బ్యాంకు, కార్పొరేషన్ల నిర్మాణం గురించి మంత్రి వివరణ

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, నవంబరు 6

పరిశ్రమల బ్యాంకును, చిన్న పరిశ్రమల కార్పొరేషన్లను నిర్మించి ఓయస్సైన రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందనీ, ఈ రెండింటి ద్వారా తగిన ప్రణాళికాకాలంలో లఘు పరిశ్రమలకు తగిన సహాయం అందజేయనీ ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు గారు నేడు పత్రికా విలేఖరులకు వెల్లడించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో నెలకొల్పబడు చిన్న పరిశ్రమలను ఈరోజున్నూ శ్రీ భగవంతరావుగారు ఒక కరపత్రాన్ని నేడు విడుదల చేశారు.

జిల్లావారీగా ఏయే పరిశ్రమ స్థాపనకు ఏయే అవకాశాలున్నవీ, సెట్టుబడి ఎంత కావలసిందీ, మార్కెట్ సౌకర్యాలూ, ముడిసరుకులు నిపుణులైన కార్మికులు, విద్యుచ్ఛక్తి సరఫరా మొదలైన వివిధ విషయాలను ఇందులో వివరించారు.

ఈ వివరాలను అతి సంక్షిప్తంగా తీసుకొని ఆయా జిల్లాలలో చిన్నపరిశ్రమలను స్థాపించదలచుకొన్నవారు ఆ పరిశీలన చేయవచ్చునని, ఇంకా వీరికైనా వివరాలు కావలిస్తే పరిశ్రమల శాఖకు అందివచ్చునని అన్నారు.

పరిశ్రమలకు ప్రభుత్వం సహాయం ఏ విధంగా అందుతుందనే ప్రశ్నకు సమాధానమిస్తూ, తగిన పథకాలు రూపొందించి వీటికి సహాయం అందజేయడానికి ఆంధ్ర రాష్ట్ర పరిశ్రమల సహకార బ్యాంకు ఏర్పడుతుందనీ, ఈ బ్యాంకు ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందనీ అన్నారు.

పరిశ్రమలకు ప్రభుత్వం సహాయం ఏ విధంగా అందుతుందనే ప్రశ్నకు సమాధానమిస్తూ, తగిన పథకాలు రూపొందించి వీటికి సహాయం అందజేయడానికి ఆంధ్ర రాష్ట్ర పరిశ్రమల సహకార బ్యాంకు ఏర్పడుతుందనీ అన్నారు.

రాష్ట్ర మంతటా జిల్లా సహకార సంస్థలు

హైదరాబాద్, నవంబరు 7

రాష్ట్రమంతటా జిల్లా సహకార సంఘాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు సహకార మంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్ వెల్లడించారు.

సమీప భవిష్యత్తులోనే ఆంధ్ర సహకార సంఘం, హైదరాబాద్ కేంద్ర సహకార సంఘాలు రూపొందించి కలిపివేయబడతాయన్నారు.

అఖిలభారత సహకార వారోత్సవ ప్రారంభం సందర్భంలో నేడు శ్రీ మెహిదీనవాజ్ జంగ్ రేడియో ఉపన్యాసం ఇస్తూ, సహకారం గురించి విద్యార్థులకు పాఠాలు బోధించాలనీ, వీటిని పాఠ్యాంశాలు ప్రణాళికలో ప్రవేశపెట్టాలనీ అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి వారోత్సవాన్ని ప్రారంభిస్తూ, ఈ నాడు సహకార సూత్రాలను గల జీవితంలో అన్వయించుకోనీ, ప్రజాస్వామిక సమాజాన్ని స్థాపించవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు.

హైదరాబాద్ కేంద్ర సహకార సంఘం యాజమాన్యాన ఒక సహకార కళాశాల నిర్వహింపబడుతున్నందుకు అభినందనాలు తెలిపారు.

తరువాత శ్రీ మెహిదీనవాజ్ జంగ్, శాసనసభ ఉపాధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్, తదితరులు మాట్లాడారు.

వి. వి.

ప్రతిరాష్ట్రంలోను ఒక ఎరువుల ఫ్యాక్టరీ

హైదరాబాద్, నవంబరు 7

ప్రతిరాష్ట్రంలోను కనీసం ఒక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించడానికగల అవకాశాలను గురించి భారతప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నేడిక్కడ తెలియచేశారు.

భారతదేశానికి చాలా ఎరువుల ఫ్యాక్టరీల అవసరం వుందనీ, అయితే విదేశీ శాస్త్రజ్ఞుల సహాయం లేకుండా వీటిని స్థాపించలేకనే సత్యకం రేనకు లేదనీ అన్నారు.

ప్రాంతీయ పరిశోధన ప్రయోగశాల దశాబ్ద వార్షికోత్సవాన్ని శ్రీ సంజీవరెడ్డి ప్రారంభిస్తూ, రాష్ట్రంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు కావలసిన సమాచారం సేకరించడంలో ఈ ప్రయోగశాలవారి శ్రద్ధ కనపరచినందుకు తాను సంతోషిస్తున్నానన్నారు.

విదేశ శాస్త్రజ్ఞుల సహాయంయొక్క ఆవశ్యకతను ప్రస్తావించి, "అయితే నుండి సాంకేతిక, శాస్త్రీయ సహాయం తీసుకోవడాన్ని మనం వీరోజులకిమధ్యామో, ఆరోజు గర్వించదగినదిగా వుంటుంది. మన శాస్త్రజ్ఞులు తయారయ్యే వరకు విదేశాల నుండి శాస్త్రజ్ఞుల సహాయం తీసుకోవలసి వుంటుంది" అన్నారు.

జపాన్ బృందం కోసం గాలింపు

భావ్నగర్, నవంబరు 7

గౌరీ శంకర్ శిఖరాన్ని ఎక్కడానికి వెళ్ళిన జపాన్ బృందం జాడ కనుగొనడానికి నేటి సభ్యత్నం నేపాల్ దళాలు విమానం బయలుదేరింది. ఇప్పటికే నిపుణులకేసు గాలించినప్పటికీ వారి జాడ తెలియలేదు.

ఆకాశంలో ఎక్కువగా గాలి వీస్తున్నది. అందువల్ల విమానయానం ప్రమాదకరంగా వుంది. అయినప్పటికీ విమానం గౌరీశంకర్ పై ముప్పైసార్లు చుట్టు పయనించింది.

బొగ్గు గనుల్లో అగ్నిప్రమాదం

ఝరియా, నవంబరు 6

ఝరియా బొగ్గుగనుల్లో అగ్నిప్రమాదం సంభవించింది. దీనివల్ల పలు కోట్ల విలువ గల బొగ్గు నిల్వలు 7 నెలల్ల పూర్తికాకుండ కనిపించాయి. ఇటీవలే ఇక్కడికి యీప్రమాదం ఏర్పడినప్పటికీ అగ్నిప్రమాదం ఆపడానికి ఇంజనీర్లు ఆపసోపాలు పడుతున్నట్లు తెలుస్తోంది.

ప్రమాదం సంభవించిన గనిలో బొగ్గుల్లో నిండుగున్న సంచరుటుంబాలు వారిని అక్కడినుండి బయటికి పంపివేశారు.

కార్మికుల గృహ నిర్మాణ పథకాలు

గృహ నిర్మాణ మంత్రుల సిఫార్సులు

హైదరాబాద్, నవంబరు 7

పరిశ్రమల యజమానులు తమ కార్మికుల కోసం తిప్పనిధరగా ఇళ్ళు కట్టేలా చేయడానికై ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలనీ, అవసరమైతే ఈ విషయమై ప్రభుత్వం శాసనాలు చేయాలని గృహ నిర్మాణ శాఖా మంత్రుల సమావేశం తీర్మానించింది.

ఈ తీర్మానంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"పారిశ్రామిక గృహనిర్మాణ పథకాలకు సంబంధించిన ముసాయిదాలను ప్రభుత్వం రూపొందించినప్పటికీ యజమానులు, తమ కార్మికులకు ఇళ్ళు కట్టించడంలో ముందుకు రాకపోవడం శోచనీయం. కాబట్టి, ఈసమస్యపై భారతప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలతోను, యజమానుల-కార్మికులసంఘాలతోను సంప్రదించి, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. చేటలో ముగిసిన ఈసమావేశానికి కేంద్ర గృహ నిర్మాణమంత్రి శ్రీ కె. సి. రెడ్డి అధ్యక్షత వహించారు.

దక్షిణాది సహకార సంస్థల కృషి

న్యూఢిల్లీ, నవంబరు 7

దక్షిణాదిలోని కొన్ని ప్రాంతాలలో ఆహార ధాన్యాలకు సహకార సంఘాల ద్వారా ప్రజలకు నూనెలు, పప్పులు ప్రధాన సప్లయిలు ప్రవేశపెడుతున్నారు.

దేశ మంతటా ధరలు పెరిగిపోయి వుంటే, దక్షిణాదిలో కొన్ని సహకార సంస్థలు ధరలను అదుపులో పెట్టగలిగాయి. ఇలాంటి సంస్థలకు యీప్రయోగం ఎంతో ప్రోత్సాహకరంగా తోచింది.

ఢిల్లీ సహకార సంస్థ వారు ఏర్పాటు చేసిన సహకార వారోత్సవాన్ని శ్రీ నెహ్రూ ప్రారంభిస్తూ, ఆహార ధాన్యాలు, దినుసుల నిర్యాతిబిత్తావనకు వస్తువుల వ్యాపారంలో సహకార సంస్థలు ప్రవేశించడాన్ని బలపరచారు.

ఈరంగంలో ప్రభుత్వం ఎక్కువగా జోక్యం కలిగించుకోని పంచాయితీ బాధ్యతలను ప్రజలకు స్వీకరించడం చక్కని తనను పొగడ్డారు.

'ప్రతిపక్షాల బెదరింపులకు లొంగను'

సింహళ ప్రధాని ప్రకటన

కొలంబో, నవంబరు 7

దేశంలో సత్వరమే ఎన్నికలను పెట్టాలని కొన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ప్రయత్నిస్తూ, తనను దబాయిస్తున్నాయనీ, తాను వీటి దబాయింపులకు లొంగనని తేలని సింహళ ప్రధానమంత్రి విజయానందదహనాయకే నేడు పి. టి. ఐ. విలేఖరితో చెప్పారు.

మామూలుగా అయితే సింహళంలో జనరల్ ఎన్నికలు 61 వ సంవత్సరంలో జరగాల్సి ఉంది.

విజయానందదహనాయకే ఇంకా ఈ విధంగా చెప్పారు:

నా ప్రతిపక్షాలు సత్వరమే ఎన్నికలు కావాలంటున్నారు. అట్టి ఎన్నికల్లో వాటికి పోయేదేమీలేదు. వారందరూ దెబ్బతిన్న రాజకీయవాదులే.

అధికారంలోనికి వచ్చేందుకు వారు తంటాలు పడ్డారు. నేను యావత్తు దేశం సంగతి ఆలోచించాలి. ప్రస్తుతానికి దేశంయొక్క సుస్థిరతా, భద్రతా నాకు వప్పగించబడ్డాయి. మా దేశ చరిత్రలో అతిముఖ్యమైన ఈఘట్టంలో నా దృష్టిపై ఈ దేశభవిష్యత్తు ఆధారపడిఉంది.

సింహళం పత్రికలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయి. గత మూడు నెలల సంవత్సరాలలోనుండీ, ఓడిపోయిన వామ్య జాతీయపార్టీని అధికారంలోనికి తీసుకురావాలని అవి ప్రయత్నిస్తున్నాయి. పత్రికలు ప్రభుత్వాన్ని వ్యతిరేకించడానికి కారణం, ప్రభుత్వం అనుసరిస్తూన్న అభ్యుదయకర విధానాలే.

ఉదాహరణకు గుర్రపు పందెముల వాళ్ళను ప్రచురించకూడదని ప్రభుత్వం ఆంక్షవిధించింది. ఈఉత్తర్వులను పత్రికల సర్క్యులేషన్ పడిపోతుంది. అందుకని ప్రభుత్వంపై వారికి కక్షగా వుంది" అన్నారు.

ప్ర.సో. పార్టీ రాజకీయ తీర్మానం

శ్రీ యస్. జి. గోరేచే ప్రతిపాదన

బొంబాయి, నవంబరు 7

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం దేశ రాజకీయ పరిస్థితిపై రెండురోజులపాటు తీర్మానాన్ని పార్టీప్రధాన కార్యదర్శి శ్రీ యస్. జి. గోరే నేడు ప్రవేశపెట్టారు.

కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీల మధ్య విభేదాలలోనూ, వాటిని అధులు జరపడంలోనూ విభేదాలున్నంతవరకు సహకారం సాధ్యం కాదని ఆతీర్మానంలో పేర్కొన్నారు.

తీర్మానంలో ఇలా ఉంది: జాతీయత, ప్రజాస్వామ్యం మొదలగు కొన్ని మూలసూత్రాలలో కాంగ్రెసుకు, ప్రజాసోషలిస్టుపార్టీకి సామ్యం వున్నప్పటికీ, పాలసీలలోనూ, వాటిని అమలుజరపడంలోనూఉభయపార్టీలకు మధ్య భేదాలున్నాయి. ఈ భేదాలున్నంత వరకు, కాంగ్రెసుతో ప్ర. సో. పార్టీ సహకరించడం దేశానికి క్షేమకరంకాదు. పైగా పిచ్చున్న కక్షలు లుబులపడడానికిఉపయోగపడుతుంది."

కార్యవర్గం లియాయదేనిన తీర్మానంలో గల క్రియాత్మకవాక్యం మహాసభలో ప్రవేశపెట్టబడిన తీర్మానంలోలేదు.

"విభేదాలలో, కాంగ్రెస్ ప్ర.సో. పార్టీల మధ్యగల విభేదాలు కొంత తగ్గివుండవచ్చును. కాని, వాటిని అమలు జరపడంలో ముందున్న భేదాలు అలాగే వున్నాయి."

కమ్యూనిస్టుపార్టీతో సహకరించడమనే సమస్యలే లేవని తీర్మానం పేర్కొన్నది.

స్వతంత్ర పార్టీని పేర్కొనకుండా, దేశంలో సోషలిజంకు సహాయం చేసే శక్తులు బలపడి ఒక కొత్త పార్టీ తలెత్తుతున్నదని తీర్మానంలో హెచ్చరించారు.

అమెరికానుండి వ్యవసాయదినుసులు

భారతదేశం చాలా ఎక్కువగా దిగుమతి చేసుకొంటున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 7

అమెరికా నుండి వ్యవసాయ దినుసులను దిగుమతి చేసుకొంటున్న ప్రధాన దేశాలలో భారతదేశం ఒకటని అమెరికా విదేశవాణిజ్య బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ నెథానియల్ కాల్స్ నేడిక్కడ వెల్లడించారు.

అమెరికానుండి గత సంవత్సరం దినుసులు అయిన మొత్తం వ్యవసాయ దినుసులలో భారతదేశం ఆరో వంతును దిగుమతి చేసుకొన్నది. ఈ దినుసుల విలువ 17 కోట్ల 60 లక్షల డాలర్లు.

గత సంవత్సరం భారతదేశం చేసుకొన్న వ్యవసాయ దినుసులలో నూటికి 44 వంతులు. అమెరికానుండి సరఫరా అయినవనీ నెథానియల్ కాల్స్ తెలియజేశారు.

అమెరికాలో వ్యవసాయ క్షేత్రం సగటు విస్తీర్ణం 1681 ఎకరాలు. అయితే ఇరవై, ఇరవై అయిదు ఎకరాల విస్తీర్ణం కల చిన్న క్షేత్రాలు కూడ వుంటాయి. అందులో ప్రత్యేక జాతికి చెందిన కూరగాయలు, పండ్లు, తదితర పంటలు పండిస్తారని కాల్స్ చెప్పారు.

అమెరికాలోని భూవిస్తీర్ణం 190 కోట్లు ఎకరాలు. అందులో వ్యవసాయ భూ విస్తీర్ణం 1 కోటి 10 లక్షలు.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య సత్సంబంధాలు

కలకత్తా అధ్యాపకసభలో కేంద్ర మంత్రి హితబోధ

కలకత్తా, నవంబరు 6

ఇక్కడ జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఒక అధ్యాపక సమావేశం జరిగింది.

కేంద్ర విద్యామంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ఈసమావేశంలో ఉపన్యసించారు.

విద్యార్థులకు రాజకీయాలలోకి లాగకుండా ఒక ప్రకటనచేయడానికి అన్ని రాజకీయ పార్టీల సమావేశం ఒకటి అవసరమని ఈ సమావేశం వారు భావించారు.

కళాశాల విద్యార్థిసంఘాల నిర్మాణాన్ని గురించి కూడ యీ సమావేశంలో ఆలోచించారు. అలాంటి సంఘాలకు జరిగే ఎన్నికల్లో నిలబడాలంటే చదువుసంధ్యల్లో ప్రథమ శ్రేణిలో వచ్చేవారు, ఆటపాటల్లో నిష్ణాతులైనవారు మాత్రమే పాల్గొనడానికి అవకాశమివ్వాలని కేంద్రమంత్రి చెప్పారు.

విద్యార్థులందు, ఉపాధ్యాయులకూ మధ్య మంచి సంబంధాలుండడానికి ప్రతి కళాశాలలో మొదటి పేరాది విద్యార్థులు వారాని రోకసారి కలుసుకోటం వుండాలని మంత్రి చెప్పారు.

విజయవాడ పాల ఫ్యాక్టరీ

నిపుణులచే స్థల పరిశీలన

విజయవాడ, నవంబరు 7

విజయవాడ పాల ఫ్యాక్టరీ స్థాపన నిర్ణయించిన స్థలాన్ని 'యూనిసెఫ్' నిపుణుడు ఆర్థర్ ల్యూకాస్ నేడు పరిశీలించారు.

భారతదేశంలో పాల ఫ్యాక్టరీల కొరకుయై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాఇవ్వడానికై 'యూనిసెఫ్' నిపుణుల జట్టు యీ దేశానికి గత మే నెలలో వచ్చింది.

విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీ స్థాపన మీద దశలలో జరుగుతుంది.

కృష్ణానదికి ఈ తీరాన చుట్టూ 250 మైళ్ళ ప్రదేశంలో ఉత్పత్తి అయ్యే పాలను సేకరించి ఈ ఫ్యాక్టరీ పని చేస్తుంది.

ఫ్యాక్టరీ మొదటిదశ పూర్తిచేయడానికి 3 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఇందులో కోటి 20 లక్షల రూపాయలు 'యూనిసెఫ్' సంస్థ భరిస్తుంది. మిగతా మొత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి.

యూనిసెఫ్ నిపుణులు సిఫార్సు చేసే యంత్రాలను ఇతర పరికరాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆమోదిస్తే, 1962 నాటికి భారతదేశానికి దిగుమతి కాకలదనీ, ఫ్యాక్టరీ ప్రథమ దశ 1963 కు పూర్తి అవుతుందనీ ల్యూకాస్ నేడు పత్రికలవారితో చెప్పారు.

ఈ దశ పూర్తి అయితే, ఫ్యాక్టరీ 50 వేల లిట్టర్ల పాలు సరఫరా చేయగలుగుతుంది.

ఈ ఫ్యాక్టరీలో పాలపొడి కూడ తయారు చేస్తారు.

రష్యాలో పరిశ్రమల పెట్టుబడి పెంపుదల

మాస్కో, నవంబరు 6

1960 లో పరిశ్రమల పెట్టుబడిని త్వరితగతిని అధికం చేయాలని సోవియట్ ప్రభుత్వం నిర్ణయించినట్లు టాస్ వార్తా సంస్థ తెలిపింది.

ఇటీవల ప్రధాని క్రుశ్చేవ్, ఇతర సంస్థలు చేసిన విచక్షణాత్మక సూచనలను బట్టి ఈనిర్ణయం తీసుకోబడింది.

వాలీబాల్

ఆంధ్రజట్టు గెలుపు

నాగపూర్, నవంబరు 7

నాగపూర్‌లో జరుగుతూన్న దక్షిణ మండల వాలీబాల్ పోటీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయజట్టు మైసూరు విశ్వవిద్యాలయ జట్టును ఓడించింది. ఈస్థానంలో విశ్వవిద్యాలయజట్టు, ఆంధ్ర మరియు విశ్వవిద్యాలయజట్టును ఓడించింది.

క్రికెట్టు

హైదరాబాద్, నవంబరు 7

మద్రాసు జూనియర్ క్రికెట్టు జట్టుకూ, హైదరాబాద్ జూనియర్ జట్టుకూ హైదరాబాద్‌లో జరుగుతూన్న పోటీలలో హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 8 వికెట్లకు 312 పరుగులు చేశారు.

హాకీ

హైదరాబాద్, నవంబరు 7

యూరోపు దేశాల్లో పర్యటించిన భారత హాకీ ఫెడరేషన్ జట్టు కూ, హైదరాబాద్ జట్టుకూ నేడిక్కడ రింగిన హాకీ పోటీల్లో, ఫెడరేషన్ జట్టు జరగు గోలులతో నెగ్గింది.

ఢిల్లీలో జరిగే 'అమెరికా మేలా'

న్యూఢిల్లీ, నవంబరు 7

ఢిల్లీలో డిసెంబరు 11 న అమెరికా అధ్యక్షుడు ప్రారంభోత్సవం జరుపనున్న అమెరికా వ్యవసాయ ప్రదర్శనకు 'అమెరికా మేలా' అని నామకరణం చేశారు.

మేలా డిసెంబరు 11 నుండి 1960 ఫిబ్రవరి 14 వరకు జరుగుతుంది. ప్రదర్శనలో ఇంతవరకు జరిగిన వ్యవసాయ ప్రదర్శనలలోకెల్లా ఇది పెద్దది. ఇంతి పెద్ద ప్రదర్శనలో అమెరికా ఇంతవరకు పాల్గొనలేదు.

రైల్వే మంత్రికి వర్కర్ల విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 5

నేడిక్కడ రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం దక్షిణ రైల్వే పనివారల సంఘం ఇచ్చిన ఒక విజ్ఞప్తికి సమాధానం ఇస్తూ కేంద్ర నేతన సంఘ సిఫార్సులు సెల, సెలాపదిహేను రోజులలో వెలువడగల వన్నారు. ఆ సిఫార్సులను ఆమోదించుటకుగాని, తిరస్కరించుటకుగాని ప్రభుత్వానికి హక్కుగలదన్నారు.

రైల్వేఉద్యోగులకుఇస్తున్న ప్రయాణ సౌకర్యాలను వారు దుర్వినియోగం చేస్తున్నారని, నాలా కేసులను తాను స్వయంగా పట్టుకొన్నానని అన్నారు. ఇది ఆత్మవంచనే గాక దేశద్రోహం అన్నారు.

ఉద్యోగులకు జీతాలు పెంచడం, ధనరూప సహాయం చేయడంఅటుంచి ఇతరత్రా అనేక సదుపాయాలు చేకూర్చడం తనకు అభిలషితమని, నాల్గవ తరగతి ఉద్యోగుల భార్యలు సహకార సంఘాలు స్థాపించుకుని కుట్టుదుస్తులు, యూనిఫారాలు, కవర్లు వగైరా తయారుచేయడంవంటిపనులు చేపట్టడం మంచిదని అన్నారు.

తర్వాత ఆయన ఛేంబరు ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్‌వారు సభలోనూ, బహిరంగ సభలోనూ ప్రసంగించారు.

పరిశ్రమల స్థాపనలో పశ్చిమ జర్మనీ సహాయం

కేంద్ర వాణిజ్య మంత్రి వెల్లడి

బొంబాయి, నవంబరు 6

భారతదేశంలో ముడివస్తువుల తయారీని సాగించే పరిశ్రమలను కొన్నిటిని స్థాపించడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికీ, భారత ప్రభుత్వానికీ, అంగీకారం కుదిరింది. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్ చంద్ర నేడిక్కడ చెప్పారు.

భారత-జర్మనీ వాణిజ్య సంఘం మూడవవార్షికోత్సవంలో పాల్గొంటూ శ్రీ సతీశ్ చంద్ర పైవిధంగా చెప్పారు.

ఇటీవలి కాలంలో భారతదేశానికి పశ్చిమ జర్మనీ వస్తువుల దిగుమతి చాలా ఎక్కువైందనీ, మన ఎగుమతులు దానికి సరిపోవడం లేదనీ చెప్పారు.

1952 లో 25 కోట్ల 20 లక్షల రూపాయల దిగుమతులుండగా, 1957 వ సంవత్సరానికి 122 కోట్ల 80 లక్షలకు పెరిగాయి. కాని ఎగుమతులు 1952 లో 12 కోట్ల 50 లక్షలుండగా 1957 నాటికి 16 కోట్ల 20 లక్షలకు మాత్రమే పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లోను భారత వ్యాపారపు ఎగుమతి, దిగుమతులలో 40 కోట్ల 50 లక్షల రూపాయలలోటూ వున్నది.

"మనకు తగినంత స్వర్ణం నిల్వలున్నంతవరకూ యీ తేడా మనకు ఏవిధ బాధపెట్టలేదు. కాని విదేశీ మారకం నాలా కరిగిపోయిన యీ నాడు అది ఎంతగానో ఇబ్బందిపెడుతోంది" అని ఆయన అన్నారు.

జీవితభీమా కార్పొరేషన్ ఢిల్లీ శాఖ ఫీల్డు ఉద్యోగులచే సమ్మె

నవంబరు 16 నుండి సాగించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 7

నవంబరు 16 న తారీఖునుండి సమ్మె చేయడానికి భారత జీవిత భీమా కార్పొరేషన్ ఢిల్లీ శాఖకు చెందిన ఫీల్డు ఉద్యోగులు సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు.

ఢిల్లీశాఖ ఫీల్డుస్టాఫు ఉద్యోగుల ప్రకటనలో ఇలావుంది:

సక్రమంగా ప్రతిపాదిత బోనస్ చెల్లించాలనీ, జాతీయ సమాఖ్య అధ్యక్షుణ్ణి ఇతరులనూ తిరిగి ఉద్యోగంలోనికి తీసుకోవాలనేవి మా ప్రధాన కోర్కెలు. మా కోర్కెలపై, మా ప్రతినిధులు అధికారులతో సంప్రదింపులు సాగించగా అధికారులలంచించిన అవాస్తవికత ధోరణులను అంగీకారం పీడనలేదు. అందువలన జాతీయ సమాఖ్య పిలుపు ననుసరించి నవంబరు 16 న తారీఖునుండి సమ్మెచేయడానికి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నాం.

వచ్చే సోమవారంనాడు జీవితభీమా కార్పొరేషన్ మండల కార్యాలయం వద్ద వారు ప్రదర్శన చేయడానికికూడ నిర్ణయం తీసుకున్నారు.

మానవునికి రెండు వందల సంవత్సరాల ఆయుః ప్రమాణం?

మాస్కో, నవంబరు 7

ఇక 50 సంవత్సరాలకు మానవుని ఆయుఃప్రమాణం 150 లేక 200 సంవత్సరాలకు పొడిగింపబడవచ్చునని సోవియట్ వైద్యశాస్త్రజ్ఞులంటున్నారు.

ఇకముందు వైద్యశాస్త్రం, రోగ నివారణ, ముసలితనం పైకొనకుండా చేయడం, కొత్త అవయవాలను అతికించడం - వీటిపైన, తన దృష్టిని కేంద్రీకరించవలసి వుంటుందని ఒక సోవియట్ పత్రికలో డాక్టర్ వ్లాడిమిర్ జెలికోవ్ ఒక వ్యాసం రాశారు. జీలికోవ్, దేశంలో కొత్త అవయవాలను అతికించే ప్రయోగాలకు ప్రసిద్ధికెక్కారు.

ప్రస్తుతం ఈ ప్రయోగాలు జంతువులపైనే చేస్తున్నారు. త్వరలో మానవుల దేహాలలోకూడ, గుండె కాయ, ఊపిరితిత్తుల, మూత్ర పిండం లాంటి అవయవాలను కూడా కొత్త వాటిని అతికించే ప్రయోగాలు జరగవచ్చు.

ప్ర. సో. పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం (తమిళనాడు) మాట్లాడుతూ పాలకవర్గపార్టీ ప్రజా సోషలిస్టుపార్టీ సహకారాన్ని కోరివుండలేదనీ, ఈ పరిస్థితుల్లో తానే సహకారానికి సిద్ధంగా వున్నానని పిలవని పేరంటానికి సిద్ధపడడం పార్టీకి తగదని అన్నారు.

తీర్మానానికి 45 సవరణలు ప్రతిపాదింపబడినాయి. ఇందులో సౌమ్య భాగం అందుకు సంబంధించిన పేరాను పూర్తిగా తీసివేయమని కోరాయి.

తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడిన ప్రొఫెసర్ ముకుత్ బిహారీలాల్ కాంగ్రెసును విమర్శించారు. సోషలిజాన్ని కాంగ్రెసుపార్టీ అమలుజరుపుతున్న పద్ధతినిచూసి ప్రజలు సోషలిజంలో విశ్వాసాన్ని కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఈ కారణం చేతనే స్వతంత్ర పార్టీ లాంటిది బయలుదేరి సోషలిజం సిద్ధాంతాలను బహిరంగంగా సవాలుచేయడం ప్రారంభించాయన్నారు.

గాంధీజీ ముసుగుక్రింద దేశంలోని కెట్టుబడిదారులు, బడాభూస్వాములు స్వతంత్రపార్టీ అనే పేరుతో ఒక ప్రత్యేక రాజకీయపార్టీగా రంగంలోకి వచ్చారని అన్నారు.

శ్రీ ఈశ్వరభాయి పటేల్ (బొంబాయి) తీర్మానాన్ని బలపరుస్తూ యింతకుముందువలె ప్ర. సో. పార్టీ కాంగ్రెసుకు, కమ్యూనిస్టుపార్టీకి రెండింటికీ సమానమైన దూరంలోనే వుండాలన్న భావాన్ని విపక్షించాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ కంటే కాంగ్రెసు పార్టీకే ఇప్పుడు ప్ర. సో. పార్టీ సన్నిహితంగా వున్నదన్నారు. ఈ పరిస్థితినే తీర్మానం ప్రతిబింబించుతున్నదని ఆయన అన్నారు.

అశోకమెహతా వాదనలు

అంతకుముందు ప్రసంగించిన అశోక మెహతా ప్రసంగంలో ఇంకా యీ క్రింది అంశాలున్నాయి:

కమ్యూనిస్టువైనా ప్రమాదం మన దేశానికి నేడు ఎక్కువైంది. ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు పార్టీ సభ్యులను సన్నద్ధం చేసుకోవాల్సి వుంది. ఈ ప్రమాదాన్ని ఆసియా నేడు గుర్తిస్తున్నది. ఆగ్నేయాసియా దేశాల్లో ప్రజాస్వామ్యదేశాల్లో అస్థిర పరిస్థితులను అట్టిపెట్టేందుకు పైనా కమ్యూనిస్టులు సైనికంగా, అవసరమైతే చర్యలను తీసుకొంటున్నారు. ఆ విధంగా కమ్యూనిజాన్ని అన్ని దేశాల్లో వ్యాపింపచేయాలనేదే వారి ప్రయత్నం.

ఇండోనేషియా, బర్మా, నేపాల్ లలో కూడా పైనా తన ప్రాబల్యాన్ని సంపాదించుకొంటుంది.

మన దేశంలోనూ, ఆగ్నేయాసియా దేశాల్లోనూ ప్రస్తుతం తీవ్రపరిస్థితులు ఏర్పడ్డాయి. అందువలన ప్ర. సో. పార్టీ సంకుచిత, సర్వప్రయోజనాలను విసర్జించి నేటి పరిస్థితికి అనుగుణ్యమైన విధానాలను చేబట్టాలి. పైనా మాలంగా నేడు దేశానికి ఏర్పడిన ప్రమాద పరిస్థితిని దృష్టిలోవుంచుకొని పార్టీ సభ్యులంతా ఐక్యంగావుండాలని ఆయన కోరారు.

కమ్యూనిస్టుపార్టీలోగాని, స్వతంత్ర పార్టీలోగాని ప్రజాసోషలిస్టుపార్టీ సహకరించే సమస్య లేనేలేదన్నారు. ఏవైనా సహకరించవలసివస్తే ఒక్క కాంగ్రెసుతో మాత్రమే సహకరించడానికి ప్ర. సో. పార్టీకి అవకాశం వుంది.

ఎన్నికలు జరుగకపోవచ్చునట

అయితే యిప్పుడు ప్రజా సోషలిస్టు పార్టీ కాంగ్రెస్‌లో కలసిపోయే సమస్యేలేదు. కాని నేడున్న క్లిష్ట పరిస్థితుల్లో రెండు సంస్థలూ సహకరించుకోవలసిన అవసరం వుంది.

కేరళం ఎన్నికలను దృష్టిలో వుంచుకొన్నా మాత్రమే పార్టీ సభ్యులు ఆలోచించవలసి వుంటుంది. మనం నేడు అత్యంత క్లిష్టపరిస్థితుల్లో వున్నాం. వచ్చే కొద్ది సంవత్సరాల్లో ఏమి జరుగుతుందో మనకు తెలియదు. సాధారణంగా పార్టీ సభ్యులను, ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ఆలోచించడం అవసరం. రెండు సంవత్సరాల అనంతరం ఎన్నికలు జరుగకపోవచ్చుననే నేనను కొంటున్నాను. నేడున్న ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు పార్టీ ఎన్నికలను మరచిపోవాలి.

శ్రీ పటేల్ మెహతా (గుజరాత్) మాట్లాడుతూ కాంగ్రెసులో ప్రజాసోషలిస్టుపార్టీ సహకరించ గలదని చెప్పడంతో ప్రజల్లో సందిగ్ధతలేకుండా పోతున్నదని అన్నారు. ప్ర. సో. పార్టీ కాంగ్రెసులో కలిసి పనిచేస్తే కాంగ్రెసుపార్టీ బలపడి, ప్ర. సో. పార్టీ బలహీనపడుతుందన్నారు.

శ్రీ పీటర్ ఆల్వారిస్ (బొంబాయి) మాట్లాడుతూ దేశానికి దురాక్రమణ ప్రమాదం ఏర్పడినప్పుడు కాంగ్రెసు నుండి, ప్రభుత్వంనుండి ఆహ్వానం వచ్చిందా లేదా అని చూసి పోలు లెక్కపెట్టుకుంటూ కూర్చోరాదన్నారు.

శ్రీ ఈశ్వరభాయి పటేల్ (బొంబాయి) తీర్మానాన్ని బలపరుస్తూ యింతకుముందువలె ప్ర. సో. పార్టీ కాంగ్రెసుకు, కమ్యూనిస్టుపార్టీకి రెండింటికీ సమానమైన దూరంలోనే వుండాలన్న భావాన్ని విపక్షించాలన్న